


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 15-03-2020 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 162 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### పుకార్లు నమ్మి పోలీసులపై

## ఆరోపణలు తగదు

- వాస్తవాలను పక్కదారి పట్టించొద్దు
- నిర్దిష్ట సమాచారమిస్తే చర్యలు చేపడతాం
- ఎన్నికల నిర్వహణకు మానిటరింగ్ సెల్
- రికార్డు స్థాయిలో... ఆపరేషన్ సురా
- రాష్ట్ర డీజీపీ గౌతమ్ సవాంగ్



విజయవాడ: స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో ఏదో జరిగినట్లు ప్రచారం చేయొద్దని రాష్ట్ర డీజీపీ గౌతమ్ సవాంగ్ సూచించారు. నిర్దిష్టమైన సమాచారం ఇస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. విజయవాడలో శనివారం డీజీపీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. ప్రజలు పుకార్లు నమ్మవద్దని, ఏపీ పోలీసులు బాధ్యతగా వ్యవహరిస్తున్నారన్నారు. కొందరు వాస్తవాలను పక్కదారి పట్టించి వక్రీకరిస్తున్నారన్నారు. తప్పుడు తరువాయి 2లో..

## తిరుమలలో భక్తులకు కంపార్ట్‌మెంట్ల పద్ధతికి స్వస్తి

- కరోనా వైరస్ నియంత్రణకు చర్యలు
- ఒంటిమిట్ట సీతారాముల కళ్యాణం రద్దు
- లైవ్‌లోనే దయచేసి తిలకించండి
- కరోనా వ్యాప్తి నేపథ్యంలో టీటీడీ నిర్ణయం
- ఈఓ అనిల్ కుమార్ సింఘాల్



తిరుపతి : ప్రమాదకర కరోనా వైరస్ (కోవిడ్-19) దేశంలో వేగంగా వ్యాప్తి చెందుతుండటంతో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) సంచలన నిర్ణయం తీసుకుంది. కరోనా వ్యాప్తి నివారణకు తరువాయి 2లో..

# భయపడకండి

- కోవిడ్-19పై వదంతులు నమ్మొద్దు
- కంట్రోల్ రూంలు ఏర్పాటు చేశాం
- పూర్తిస్థాయిలో మాస్కుల అందుబాటులో ఉంచాం
- విదేశ ప్రయాణీకులపై నిఘా పెట్టాం
- ఏపీ వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి జవహర్ రెడ్డి



అమరావతి: కరోనా వైరస్ (కొవిడ్-19) పై వస్తున్న వదంతులు, నిరాధార ప్రచారాన్ని నమ్మవద్దని ఏపీ వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి జవహర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఏపీలో కరోనా నిరోధక చర్యలపై బులెటిన్ విడుదల చేశారు. నెల్లూరు జిల్లాలో కొవిడ్-19 పాజిటివ్ బాధితుడు ఉన్నాడు. 14 రోజుల తర్వాత మళ్లీ నమూనాలు పరీక్షించి అతన్ని డిశ్చార్జ్ చేస్తారు. కోవిడ్-19 విషయంలో ఆందోళన చెందవద్దు. వదంతలు, నిరాధార ప్రచారాన్ని నమ్మవద్దు. పూర్తి స్థాయిలో మాస్కులు అందుబాటులో ఉంచాం. సమాచారం కోసం కంట్రోల్ రూమ్ నెం.0866-2410978ను సంప్రదించవచ్చు. కొవిడ్-19 లక్షణాలు ఉంటే, సమీప ప్రభుత్వాసుపత్రికి వెళ్లండి. వైద్య సలహాల కోసం 104 టోల్ ఫ్రీ ఏర్పాటు చేశాం. కొవిడ్-19 ప్రభావిత దేశాల నుంచి రాష్ట్రానికి 675మంది వచ్చారు. వారంతా వైద్యుల పరిశీలనలో ఉన్నారు. 428మంది ఇళ్లలోనే వైద్యుల పరిశీలనలో ఉన్నారు. 288 మందికి 28 రోజుల పరిశీలన పూర్తయింది.. ఆస్పత్రిలో 14మంది చికిత్స తరువాయి 2లో..

## మైక్రోసాఫ్ట్‌కు బిల్ గేట్స్ రాజీనామా

### సామాజిక కార్యక్రమాలకే ఫుల్‌టైం



న్యూయార్క్ : మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ మైక్రోసాఫ్ట్‌కు రాజీనామా చేశారు. మైక్రోసాఫ్ట్ సంస్థ డైరెక్టర్ల బోర్డు నుంచి బిల్‌గేట్స్ తప్పుకున్నారు. ఆయన సాంకేతిక సలహాదారుడిగా కొనసాగనున్నారు. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్యనాదెళ్ల, ఇతర ప్రముఖులకు సాంకేతిక సహకారం అందించనున్నారు బిల్‌గేట్స్. దాతృత్వ కార్యక్రమాలకు ఎక్కువ సమయం కేటాయించేందుకు బిల్‌గేట్స్ వైదొలిగారు. 1975లో పాల్ అలెన్‌తో కలిసి బిల్‌గేట్స్ మైక్రోసాఫ్ట్ స్థాపించారు. బిల్ అండ్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ద్వారా పలు దేశాల్లో సామాజిక కార్యక్రమాలు తరువాయి 2లో..

### నా భూమిపైనే

## కబ్జా కన్ను

**విశాఖ, విజయనగరంలలో భూమాఫియా**

**రాష్ట్ర బీజేపీ చీఫ్ కన్నా లక్ష్మీనారాయణ సంచలన వ్యాఖ్యలు**



విశాఖ సిటీః వైఎస్ జగన్మోహన్ రెడ్డి సర్కార్ ఎగ్జిక్యూటివ్ కేపిటల్‌ను విశాఖకు తరలించాలని నిర్ణయం తీసుకున్నప్పటి నుంచి ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. టీడీపీ, జనసేనలు దీనిపై వ్యతిరేక స్టాండ్‌తో ఉండగా.. బీజేపీ నేతల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర బీజేపీ చీఫ్ కన్నా లక్ష్మీనారాయణ విశాఖలో రాజధానిని వ్యతిరేకిస్తుండగా.. జీవీఎల్ లాంటి నేతలు మాత్రం కేంద్రం అందులో తలదూర్చదని చెబుతున్నారు. తాజాగా కన్నా లక్ష్మీనారాయణ విశాఖలో భూమాఫియాపై సంచలన ఆరోపణలు చేశారు. విశాఖలో వైసీపీ నేతలు గన్స్ గురిపెట్టి మరీ భూకబ్జాలకు పాల్పడుతున్నారని కన్నా ఆరోపించారు. ఇటీవల తన భూమినే కబ్జా చేయబోయారని చెప్పారు. 1993లో భీమిలి సమీపంలోని చేపలుప్పాడులో తాను భూమి కొనుగోలు చేశానని చెప్పారు. ఇటీవల ఆ భూమిని కొంతమంది కబ్జా చేయడానికి యత్నించారని ఆరోపించారు. తన పక్కనే భూమి కొనుక్కున్న ఓ పోలీస్ అధికారి తనకు ఫోన్ ద్వారా విషయం చెప్పడంతో.. తన మనుషుల్ని పంపించినట్టు చెప్పారు. వాళ్లు వెళ్లేసరికి తరువాయి 2లో..

### అప్పుడే పుట్టిన శిశువుకి కరోనా

న్యూఢిల్లీః కరోనా వైరస్ పంజా విసురుతోంది. అప్పుడే పుట్టిన పిల్లలను కూడా వదలడం లేదు. ప్రజలు ప్రాణభయంతో వణికిపోతున్నారు. ఇప్పటికే వందలాది మంది ప్రాణాలను బలిగొన్న కరోనా వైరస్.. తాజాగా పుట్టిన కొన్ని గంటలకే లండన్ నగరంలోని నార్త్ మిడిలెక్స్ ఆస్పత్రిలోని ఓ చిన్నారికి ఈ వైరస్ సోకింది. కరోనా పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. కాగా ఆ శిశువు ప్రపంచంలో కరోనా వైరస్ సోకిన అతిచిన్న వయస్కురాలిగా నమోదైంది. శిశువు తల్లి గత కొన్ని రోజులుగా న్యుమోనియాతో నార్త్‌మిడిలెక్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోందని తెలిసింది. ప్రసవం జరిగిన వెంటనే శిశువుకు నిర్వహించిన వైద్యపరీక్షలో కరోనావైరస్ ఉన్నట్లు బయటపడింది. ఈ వైరస్ తల్లి గర్భంలో తరువాయి 2లో..

## విమ్స్ ఆసుపత్రిలో క్వారంటైన్ సెంటర్

- కరోనా వైరస్ సోకకుండా ముందస్తు చర్యలు
- విశాఖ ఆసుపత్రులలో 600 పడకలు లక్ష్యం
- విదేశాల నుండి వచ్చిన ప్రయాణికుల పరిశీలన
- 14 రోజుల పాటు ఆరోగ్య స్థితిగతులను పరిశీలన
- అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు
- జిల్లా కలెక్టరు వి వినయ్ చంద్



విశాఖపట్నం: రాష్ట్ర ప్రతిష్ఠాత్మక నగరమైన విశాఖపట్నంలో కరోనా వైరస్ ప్రవేశించకుండా విమ్స్ ఆసుపత్రిలో క్వారంటైన్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు వి. వినయ్ చంద్ తెలిపారు.

శనివారం సాయంత్రం ఆయన విమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేస్తున్న సెంటర్లను సందర్శించారు. అక్కడ చేస్తున్న ఏర్పాట్లను క్వారంటైన్ సెంటర్లను ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కరోనా వైరస్ పై పూర్తిస్థాయి అప్రమత్తతో ఉన్నామని చెప్పారు. విదేశాలనుండి వచ్చే రైలు, విమాన, సముద్ర ప్రయాణికుల పై ఆరోగ్య నిఘా, సర్వైలెన్స్ నిమిత్తం డిఎంఅండ్హెచ్ఓ డి సి హెచ్ ఇతరులతో పాటు ఇతర ఆసుపత్రులు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు.

కోవిడ్ 19 విస్తరించి ఉన్న ఈశాన్య, మధ్య ఆసియా, యూరప్ దేశాల నుండి వచ్చే ప్రయాణీకుల పరిస్థితులను పరిశీలించే నిమిత్తం విశాఖలో క్వారంటైన్ సెంటర్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కేంద్రాలలో 14 రోజుల పాటు వారి ఆరోగ్య పరిస్థితులను గమనిస్తారని, వారి రక్త నమూనాలను పరిశీలించిన తరువాత నెగిటివ్ వచ్చిన వారిని పంపించ వేస్తారని తెలిపారు.

ప్రయాణికులకు తగిన విధంగా అధునాతన సౌకర్యాలతో ఈ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. పాజిటివ్ వచ్చిన పేషెంట్లను తక్షణం ఛాతీ ఆసుపత్రికి పంపిస్తారన్నారు. విమ్స్ లో 50 పడకల సిద్ధం చేస్తున్నారని రెండు రోజుల్లో మరో 200 పడకల సిద్ధం అవుతాయని గీతం, గాయత్రి, 104 ఏరియా లో ఉన్న నేవీ ఆసుపత్రి లలో కూడా పడకలు సిద్ధం చేస్తున్నట్లు, మొత్తం 600 పడకలు లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

ఇప్పటివరకూ విదేశాల నుంచి వచ్చిన 17 మందిని పరిశీలించారని, ఒక్కరికి కూడా పాజిటివ్ రాలేదని చెప్పారు. ప్రజలందరూ కోవిద్ నైన్టీన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు ఆసుపత్రిలో విమ్స్ డైరెక్టర్ డాక్టర్ సత్య వరప్రసాద్క్వారంటైన్ సెంటర్స్ ఏర్పాటు చేస్తున్న బ్లాకులు, ఇతర బ్లాకులను గూర్చి డైరెక్టర్ డాక్టర్ సత్య వరప్రసాద్ కలెక్టర్ కు వివరించారు. ఇప్పటికి 50 పడకల ను అన్ని సౌకర్యాలతో సిద్ధం చేసినట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం.శ్రీదేవి డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ తిరుపతి రావు ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రకాష్ అదనపు డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ వసుంధర విమ్స్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ దేవి తదితరులు పాల్గొన్నారు.

## భారత్ ప్రతిపాదనకు పాక్ సై

- ప్రపంచ, ప్రాంతీయ స్థాయిలో కరనో వైరస్‌ను
- సమన్వయంతో ఎదుర్కోవాలి
- పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి అయిషా ఫరూఖీ

ఇస్లామాబాద్: కరోనా వైరస్‌పై పోరాడేందుకు దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంఘం (సార్క్) పటిష్ఠ వ్యూహాన్ని రూపొందించాలని, ప్రజలను ఆరోగ్యంగా ఉంచేందుకు మార్గాలను సార్క్ దేశాలు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా చర్చించాలని భారత ప్రధాని నరేంద్ర మోదీ తరువాయి 2లో..



## పోలింగ్ కేంద్రాల పరిశీలన



నర్సీపట్నంః స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని శనివారం నర్సీపట్నం తహశీల్దార్ ఎం.ఎ.శ్రీనివాస్, రూరల్ ఎస్సై రవిలు మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు.

## పాముువాకలో ఏకగ్రీవం



కోటవురట్లః మండలంలోని పాముల వాక ఎంపిటిసి స్థానం ఏకగ్రీవమైంది. ఈ స్థానం వైసిపి ఖాతాలో పడింది. మండలంలో మొత్తం 16 ఎంపిటిసి స్థానాలు ఉన్నాయి. పాములవాక ఎంపిటిసి స్థానం ఓపెన్ కేటగిరి మహిళకు రిజర్వేషన్ చేయబడటంతో ప్రధాన పార్టీలైన వైసిపి, టీడీపీ నుంచి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ వేశారు. ఇందులో వైసిపి నుంచి ఇద్దరు, టీడీపీ నుంచి ఒకరు ఉన్నారు. అయితే శుక్రవారం నామినేషన్ల విత్‌డ్రాలో ఎంపిటిసి పదవిని ఏకగ్రీవం చేయాలని టీడీపీ అభ్యర్థి, వైసిపి అభ్యర్థులు నిర్ణయం తీసుకున్నారు. దీంతో మాజీ ఎంపిపి, జెడ్పీటీసీ కిల్లాడ వెంకటేశ్వరసాయి భార్య కిల్లాడ వెంకటలక్ష్మి, వైసిపి తరపున ఎంపిడిఒగా ఎన్నికయ్యారు.

## వైసీపీ ఎంపిటిసి అభ్యర్థులకు బి-ఫారాలు అందజేత



నర్సీపట్నంః నర్సీపట్నం నియోజకవర్గంలోని వైసిపి ఎంపిటిసి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారికి శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ బిఫారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలే లక్ష్యంగా ప్రచారం చేయాలన్నారు. నియోజక వర్గంలో గొలుగొండ, నాతవరం, మాకవరపాలెం, నర్సీపట్నం మండలాలకు చెందిన ఎంపిటిసిలకు బిఫారాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నర్సీపట్నం మండల పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, వైసిపి నాయకులు, ఎంపిటిసి అభ్యర్థులు పాల్గొన్నారు.

## కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఆధ్వర్యంలో ఉచిత హెూమియో వైద్య శిబిరం

భీమునిపట్నం : కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత హెూమియో వైద్య శిబిరం స్థానిక డచ్ రోడ్డు లో ఉన్న, కలిగొట్ల శ్రీరాం ఇంటివద్ద నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామమూర్తి తెలిపారు. ఉదయం 9నుండి 12వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా 'కరోన వైరస్' (కోవిడ్ 19) సోకకుండా ముందు జాగ్రత్త నివారణగా ఉచితముగా హెూమియో మందులు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదవకాశాన్ని భీమిలి పరిసరప్రాంత ప్రజలు వినియోగించుకోగలరని ఫౌండషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్ర మూర్తి తెలిపారు.

## మూడు స్థానాలకు వైసీపీలో పోటాపోటీ

మాకవరపాలెంః స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార వైసిపిలో పోటా పోటీ నామినేషన్లతో ఆ నాయకులు తలపట్టుకుంటున్నారు. ఇప్పటికే జి.కోడూరు నుంచి వైసిపి మండల యూత్ అధ్యక్షుడు పెంటకోట వెంకటరమణ నామినేషన్ వేశారు. అతని భార్య వెంకటలక్ష్మీతో కూడా వేయించారు. అలాగే గిడుతూరు నుంచి వైసిపి తరపున పొట్ల నాగరాజు, నీలం గోవింద నామినేషన్లు దాఖలు చేశారు. వైసిపిలో మొదటి నుంచి ఉన్న మూకల బాలకృష్ణ, ఇటీవలే పార్టీలో చేరిన డెయిరీ డైరెక్టర్ సూర్యనారాయణ ఇద్దరూ అదే పార్టీ అభ్యర్థులుగా వేర్వేరుగా నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో ఇక్కడ ఇరువర్గాలు వెనక్కి తగ్గే పరిస్థితి కనిపించడం లేదు. అదేవిధంగా రామన్నపాలెం నుంచి వైసిపి మరో అభ్యర్థిగా చింతల అప్పలనాయుడు రంగంలో నిలిచారు. ఈ మూడు సెగ్మెంట్లలో ఇలా ఎవరికి వారు బరిలోకి దిగడంతో అధికార పార్టీ నాయకులకు తలబప్పిగా మారింది. దీంతో కొందరికి సర్దిచెప్పేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.

## కరోనా వ్యాధి రాకుండా విద్యార్థులకు అవగాహన



గొలుగొండః గొలుగొండ గురుకుల పాఠశాలలో కరోనా పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డాక్టర్ కన్నం నాయుడు ఆధ్వర్యంలో డెటాల్‌తో స్నానం చేయించి అవగాహన కల్పించారు. అనంతరం వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ముందు జాగ్రత్తలు పాటిస్తే కరోనా వైరస్ రాకుండా చూసుకో వచ్చునని సూచించారు. అనంతరం కరోనా వ్యాధి సోకకుండా హోమియో మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రేమా రావు, తెలుగు మాస్టర్ ఐజాక్ పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించండి



నాతవరంః స్థానిక సంస్థల ఎన్నికల ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని నర్సీపట్నం రూరల్ సిఐ కె.అప్పల నాయుడు కోరారు. శనివారం మండలంలోని ములగపూడి, బెన్నవరం, చెర్లోపాలెం గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పార్టీలు వేరైనా ప్రజలంతా ఒక్కటిగా మెలగాలని, స్థానిక సంస్థల ఎన్నికలు సామరస్యంగా నిర్వహించు కోవాలన్నారు. అల్లర్లకు పాల్పడితే జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. గతంలో గొడవల్లో పలువురిపై బైండోవర్ కూడా చేశామన్నారు. ఎన్నికల్లో అల్లర్లకు పాల్పడిన వారి జీవితం వ్యర్థమైపోతుందన్నారు. సమస్యాత్మక గ్రామాలపై గట్టి నిఘా ఉంచుతున్నామన్నారు.

డబ్బులు పంచినా, మద్యం ఆశ చూపినా, అల్లర్లు చేసినా ఏ పార్టీ వారైనా తక్షణం అరెస్టు చేసి జైలుకు తరలిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో నాతవరం ఎస్సై జె.రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా సత్తమ్మతల్లి వార్షిక జాతర

- భారీగా అన్న సంతపర్వణ, అలరించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు
- భక్తజన సందోహంతో ప్రత్యేక పూజలు



సింహాచలం: సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీనృసింహస్వామి సోదరి, 14 గ్రామాల ప్రజల పొలిమేర దేవతగా విరాజిల్లుతున్న శ్రీ సత్తమ్మతల్లి వార్షిక జాతర శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామునే అమ్మవారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి ప్రత్యేక ఆరాధన గావించారు. ఆ తరువాత క్యూలైన్లలో ఉన్న భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. అమ్మవారి ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఆలయ కమిటీ అధ్యక్షులు పి.వెంకటరావు, ఆర్గనైజర్లు గంట్ల కనకరాజు, బలిరెడ్డి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించారు. అమ్మ వారి ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఉద యం నుంచి రాత్రి వరకు వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పొలిమేర దేవతగా పేరుపొందిన సత్తమ్మ తల్లిని దర్శిం చుకుంటే ఆయా కుటుంబాలు సుఖసంతోషాలతో చల్లగా ఉంటాయన్నది భక్తకోటి అపార నమ్మకం. అంతేకాకుండా గ్రామ పొలిమేరలో ఉండి ప్రజలను రక్షించే దేవతగా భక్తులంతా భావిస్తారు. అమ్మవారి జాతరను పురస్కరించుకొని మధ్యాహ్నం వందలాది మంది భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహిం చగా రాత్రికి ఏర్పాటు చేసిన డాన్స్‌బేబీ డాన్స్, పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించా యి. ఆయా కార్యక్రమాల్లో వై.రాజు, అమ్మాజీ, మేడిశెట్టి అప్పలరాజు, రాపర్తి కన్నా, శాస్త్రి, దాసరి రాజు, సత్యనారాయణ, సోమునాయుడు, బి.రమణ తదితరులు సహాయం అందజేశారు.

## అవంతిలో జాతీయ యువజనోత్సవం అవెన్సెస్ 2కె 20 ప్రారంభం



భీమునిపట్నం: తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు జరగనున్న జాతీయ యువజనోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ జాతీయ యువజనోత్సవాలకు ముఖ్య అతిథిగా భారతదేశ అత్యున్నత న్యాయస్థానం మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చలమేశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న దశాబ్ద కాలంలో కుత్రిమ మేధస్సు రంగంలో అద్భుత అవకాశాలు ఉన్నాయని మానవ జీవన విధానంలోని సాంకేతిక రంగాలలో అనేక విప్లవాత్మక మార్పులు రానున్నాయని నేడు ఇంజినీరింగ్ విద్యార్థులు భవిష్యత్ పది సంవత్సరాలను ద ృష్టిలో పెట్టుకుని నైపుణ్యాలను సామర్థ్యాలను పెంపొందించు కోవాలని విద్యార్థులు విజ్ఞానం తో పాటు, మానసిక శారీరక ధారుఢ్యం కలిగి ఉండాలని అన్నారు. అతిధి గా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షుడు పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ గత ఐదు వేల సంవత్సరాల కాలంలో మన భారతదేశం శ్రీరాముడు, గౌతమ బుద్ధుడు మరియు మహాత్మ గాంధీ, వంటి గొప్ప వ్యక్తులకు జన్మ నిచ్చిందని, బరాక్ ఒబామా, నరేంద్ర మోడీ వంటి వారికి సహితం వీరు గొప్ప ఆదర్శమని, వీటిని గమనించి ఇంజినీరింగ్ విద్యార్థులు సాంకేతిక విద్యతో పాటు సామాజిక నైతిక మరియు మానవతా విలువలను అలవర్చు కోవాలని లేని ఎడల సాంకేతిక పరిజానం జీవ సమాజ నాశనం మరియు ప్రకృతి వినాశానికి దారి తీస్తుందని తెలియజేసారు. ఈ యువజనోత్సవాల ద్వారా విద్యార్థులకు విజ్ఞానంతో పాటు మానసిక శారీరక దారుఢ్యాన్ని, నైపుణ్యాన్ని ,సాంస్క ృతిక మరియు కళారంగాల్లో మానసిక వికాసాన్ని పెంపొందించుటకు అన్ని క్రీడా సాంస్కృతిక సంగీత న ృత్యం వంటి అనేక రంగాలలో పోటీలను నిర్వహిసున్నామని, ఈ జాతీయ యువజనోత్సవాలకు ఉత్తరాంధ్ర లోని వివిధ ఇంజినీరింగ్ డిగ్రీ మరియు పీజీ కళాశాల నుండి సుమారు ఆరు వేలమంది విద్యార్థులు క్రీడా సాంస్క ృతిక సంగీత న ృత్య పోటీల లో పాల్గొన్నారని అవంతీ విద్యాసంస్థల ప్రెసిడెంట్ ఎం జానేశ్వరి తెలియజేసారు. ఈ గొప్ప అవకాశాన్ని అందరు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ ఎన్ వి గణేష్ మాట్లాడుతూ ఈ జాతీయ సదస్సులోని అన్ని కార్యక్రమాలను విద్యార్థులు నిర్వహించడం వలన విద్యార్థులకు ఇది గొప్ప పండగని విద్యార్థులు ఎగ్జిబిషన్ స్టాల్స్ వీటి నిర్వహణ ద్వారా వారిలో నాయకత్వ లక్షణాల ను సోదర భావాన్ని మత సామరస్యాన్ని తద్వారా జాతీయ సమైక్యతను పెంపొందిస్తాయని తెలిపారు.

ఈ అవంతీ జాతీయ దినోత్సవాల ముగింపు కార్య క్రమానికి ముఖ్య అతిధులుగా విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ చైర్మన్ కె.రామ మోహన రావు, ఎన్.ఎస్.టి.ఎల్ డైరెక్టర్ డాక్టర్ ఓ ఆర్ నందగోపన్, డాక్టర్ జితేందర్ శర్మ లు పాల్గొంటారని కళాశాల జనరల్ సెకరేటరీ డాక్టర్ ప్రియాంక తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎం నందీష్మే, నేజింగ్ డైరెక్టర్ శ్రావణ్ కుమార్, డైరెక్టర్ ఎ.చంద్ర శేఖర్, వైస్ ప్రిన్సిపాల్ ఎ అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## భయపడకండి

పొందుతున్నారు. 61మంది నమూనాలను ల్యాబ్ కు పంపగా, 52మందికి నెగిటివ్ అని తెలిసింది. 8మంది శాంపిళ్లకు సంబంధించిన రిపోర్టులు రావాల్సి ఉంది. పలు దేశాల నుంచి రాష్ట్రానికి వచ్చే ప్రయాణికులపై నిఘా పెట్టాం. విశాఖ ఎయిర్‌పోర్టులో 8691 మంది ప్రయాణికుల్ని స్క్రీనింగ్ చేశాం. వీరిలో 64మందికి వ్యాధి లక్షణాలు ఉన్నాయి. విశాఖ/ గన్నవరం ఓడరేవులో 1088మంది ప్రయాణికుల్ని స్క్రీనింగ్ చేశాం. వీరిలో ఒక్కరికీ కూడా వ్యాధి లక్షణాలు లేవు. కృష్ణపట్నం ఓడరేవులో 622మంది ప్రయాణికులను స్క్రీనింగ్ చేశాం. వీరిలోనూ వ్యాధి లక్షణాలు లేవు. వ్యాధి లక్షణాలు ఉన్నా, లేకపోయినా ఇళ్లల్లోనే ఉండాలి' అని సూచించారు.

## పుకార్లు నమ్మి పోలీసులపై ఆరోపణలు తగదు

ప్రచారం చేయడాన్ని మానుకోవాలని హితవు పలికారు.

**ఆమె చుట్టూ ఉన్నది టీడీపీ నేతలే..**

అలాగే చిత్తూరు జిల్లా పుంగనూరులో జరిగిన సంఘటనపై డీజీపీ స్పందించారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఆరోపణలతో పాటు, ఆయన చూపించిన వీడియోపై డీజీపీ వివరణ ఇచ్చారు. మహిళా అభ్యర్థి చుట్టు ఉన్నది టీడీపీ నేతలే అని, నామినేషన్ ఎవరో దౌర్జన్యంగా తీసుకువెళ్లే ప్రయత్నం చేశారని టీడీపీ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని ఆయన వెల్లడించారు.

**ఎన్నికల నిర్వహణకు మానిటరింగ్ సెల్**

నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా 35 సంఘటనలు జరిగాయని, జడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల సందర్భంగా 43 ఫిర్యాదులు వచ్చాయన్నారు. నగరపాలక, పురపాలక, నగర పంచాయతీల నామినేషన్లలో 14 ఫిర్యాదులు వచ్చాయని, ఆ ఫిర్యాదులపై పోలీసులు వెంటనే స్పందించారన్నారు. కేవలం ఎనిమిది సంఘటనల్లో మాత్రమే 307 సెక్షన్ కింద కేసులు నమోదు అయినట్లు డీజీపీ తెలిపారు. అలాగే ఎలక్షన్ కమిషన్ కార్యాలయంలో మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేశామని, ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

**రూ. కోటి 84 లక్షల నగదు సీజ్**

పోలీసుల దృష్టికి వచ్చిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇప్పటి వరకూ పోలీసుల తనిఖీల్లో రూ.కోటి 84 లక్షల నగదు సీజ్ చేశామని, రౌడీ షీటర్లను బైండోవర్ చేస్తున్నామన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై 25 కేసులు నమోదు చేసినట్లు డీజీపీ వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు తెలంగాణ, కర్ణాటక, ఒడిశా పోలీసుల సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తున్నామని, 701 మొబైల్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిఘా యాప్ ద్వారా విజయవాడలో 12 కేసులు నమోదు చేశామని డీజీపీ వెల్లడించారు.

**రికార్డు స్థాయిలో... ఆపరేషన్ సురా**

1,1386 బైండోవర్ కేసులు నమోదు చేశామని, అలాగే 10,980 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోసం 59,549 మంది పోలీసులు విధులు నిర్వహించబోతున్నామని, జెడ్పీ, ఎంపీపీ ఎన్నికల పోలింగ్ స్టేషన్ల వద్ద 27,735 మంది, సమస్యాత్మక ప్రాంతాల్లో 4,399 మంది పోలీసులు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆపరేషన్ సురా పేరుతో రికార్డు స్థాయిలో నాటు సారా స్థావరాలను ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఎన్నికల్లో మద్యం, డబ్బు విచ్చలవిడిగా పంపిణీ జరిగేవని, ఈసారి అలా జరగకుండా చూడబోతున్నామన్నారు. అభ్యర్థులు మద్యం, డబ్బుతో పట్టుబడితే అనర్హులు అవుతారంటూ ఇప్పటికే ప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చిందన్నారు.

**వాళ్ల కాల్‌డేటా పరిశీలిస్తున్నాం..**

మాజీ ఎమ్మెల్యే బోండా ఉమ, ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న మాచర్ల ఎందుకు వెళ్లారో..? అక్కడి నుంచి విజయవాడకు ఎలా వచ్చారో విచారణ చేస్తున్నామని డీజీపీ తెలిపారు. మాచర్లలో ఘటన జరిగితే అక్కడి పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదని అన్నారు. వాస్తవాలను పక్కదారి పట్టించి వక్రీకరిస్తున్నారని, మాచర్ల ఘటన జరిగిన వెంటనే పోలీసులు స్పందించారన్నారు. బోండా ఉమ, బుద్ధా వెంకన్న కాల్‌డేటాను పరిశీలిస్తున్నట్లు డీజీపీ తెలిపారు. వాళిద్దరూ ఎందుకు మాచర్ల వెళ్లారు,? ఎప్పుడు పోలీసుల దగ్గర అనుమతి తీసుకున్నారు? అనే దానిపై స్పష్టత లేదన్నారు. దీనిపై బోండా ఉమ, బుద్ధా వెంకన్న తమకు స్టేట్‌మెంట్ ఇవ్వాలని అన్నారు.

## తిరుమలలో భక్తులకు కంపార్ట్‌మెంట్ల పద్ధతికి స్వస్తి

భక్తులు వేచి ఉండే పద్ధతికి తాత్కాలికంగా స్వస్తి పలికింది. టైమ్ స్లాట్ ద్వారా మాత్రమే టోకెన్లు కేటాయించి భక్తులను దర్శనానికి పంపాలని టీటీడీ నిర్ణయించింది. కంపార్ట్ మెంట్లలో వేచి ఉంటే కరోనా వ్యాప్తి చెందే అవకాశముండటంతో ఈ నిర్ణయం తీసుకుంది. అలాగే కడప జిల్లాలోని ఒంటిమిట్ట సీతారాముల కళ్యాణాన్ని కూడా టీటీడీ రద్దు చేసింది. కరోనా వ్యాప్తి నేపథ్యంలో ముంబైలో శ్రీవారి ఆలయ నిర్మాణ భూమిపూజను వాయిదా వేసింది. అలాగే కరోనా నివారణను కోరుతూ.. శ్రీశ్రీనివాస శాంతి ఉత్సవ సహిత ధన్వంతరి మహాయాగాన్ని నిర్వహించాలని టీటీడీ పాలకమండలి నిర్ణయించింది. మరోవైపు విశేషపూజ, సహస్ర దీపాలంకరణ సేవ, వసంతోత్సవం సేవలను ముందుగా బుక్ చేసుకున్న భక్తులకు తేది మార్చుకునే అవకాశం, లేదా బ్రేక్ దర్శనంకు వెళ్లే వెసులుబాటును టీటీడీ కల్పించింది. కరోనా వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ఎక్కువ మంది ఒకేచోట గుమికూడటం మంచిదికాదని భావించిన టీటీడీ ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ మేరకు టీటీడీ ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ వివరాలను వెల్లడించారు. దేశ, రాష్ట్ర వ్యాప్తంగా కరోనా వైరస్ ప్రభావం పెరుగుతోంది. వైరస్ వ్యాప్తి కాకుండా నిరంతరం చర్యలు చేపడుతున్నాం. ఎక్కువ మంది ఒకేచోట గుమికూడటం మంచిది కాదు. దీని వల్ల త్వరగా వైరస్ వ్యాపిస్తుంది. వారంగా టిటిడి అధికారులు అనేక చర్యలు చేపట్టాము. తిరుమలని సెక్టార్‌లుగా విభజించి, శుభ్రత చర్యలు చేపట్టాము. గదులు ఖాళీ చేసిన వెంటనే పూర్తిగా శుద్ధి చేసిన తర్వాత మరొకరికి కేటాయిస్తున్నాము. అనుమానితులను అలిపిరి, నడకదారిలో గుర్తించి వైద్య చికిత్సకోసం తరలించే ఏర్పాటు చేశాం. కొంత మంది టీటీడీ ఉన్నతాధికారులను నియమిస్తున్నాము. కరోనా వైరస్ ప్రభావితం వల్లా ఒకే చోట ఆరు గంటలు ఉండటం మంచిది కాదు. సీతారాముల కళ్యాణం రద్దు చేసి, లైవ్ ద్వారా కళ్యాణం వీక్షించే విధంగా ఏర్పాటు చేస్తున్నాం. మంగళవారం నుండి టీటీడీ కేటాయించే సమయంలో మాత్రమే దర్శనానికి రావాలి. భక్తులు కూడా సహకరించాలి.

## మైక్రోసాఫ్ట్‌కు బిల్ గేట్స్ రాజీనామా

చేపడుతున్నారు. విద్య, ఆర్థికం, ఉపాధి కల్పనా రంగాల్లో ఫౌండేషన్ కార్య కలాపాలు కొనసాగుతున్నాయి. 2014లో బిల్‌గేట్స్ మైక్రోసాఫ్ట్ చైర్మన్ పదవి నుంచి వైదొలిగారు. 2000లో సీఈవో పదవికి రాజీనామా చేసిన బిల్‌గేట్స్.. 2008 నుంచి ఫుల్‌టైం పనికి కూడా ఆయన గుడ్‌బై చెప్పారు.

## నా భూమిపైనే కబ్జా కన్ను

తన భూమిలో ఫెన్సింగ్ కూడా వేసేశారని అన్నారు. ఇది కన్నా గారి ల్యాండ్ అని తన మనుషులు చెప్పడంతో.. ఆయనదని తెలియక ఫెన్సింగ్ వేసినట్టు చెప్పారన్నారు. గతంలోనే తన ల్యాండ్‌కి ప్రహరీ గోడ నిర్మించుకున్నప్పటికీ.. హుద్‌హుద్ తుఫాను కారణంగా గోడ కూలిపోయిందన్నారు. ఇటీవల మళ్లీ గోడ నిర్మించేందుకు కాంట్రాక్టర్ కోసం వెతుకుతుండగానే.. ఇలా కబ్జాకు గురైందన్నారు. విశాఖపట్నంలో తమ పార్టీ ఆఫీసు పక్కనే ఉన్న స్థలాన్ని ముఖ్యమంత్రి బంధువులమని చెప్పి కొంతమంది రిజిస్టర్ చేసుకున్నారని ఆరోపించారు. ఇటీవల విజయనగరంలో పార్వతీపురంలో ఓ పెళ్లికి వెళ్తే దాదాపు 10వేల మంది వచ్చారని చెప్పారు. వచ్చినవాళ్లంతా రాజధానిని మీరే కాపాడాలని వేడుకుంటున్నారన్నారు. విశాఖతో పాటు విజయనగరంలోనూ భూమాఫియా రెచ్చిపోతుండటం వల్లే అక్కడి ప్రజలు ప్రశాంతంగా ఉండలేకపోతున్నారని అన్నారు. భూ యజమానులు భయపడే పరిస్థితికి తీసుకొచ్చారని అన్నారు.

## భారత్ ప్రతిపాదనకు పాక్ సై

చేసిన ప్రతిపాదనకు పాక్ 'సై' చెప్పింది. సార్క్ దేశాల వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొంటామని పాకిస్థాన్ ప్రకటించింది. 110 దేశాలను కరోనా వైరస్ వణికిస్తున్న నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా చూసేందుకు ఏ అవకాశాన్ని వదులుకోరాదని మోదీ శుక్రవారంనాడు ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. కరోనా వైరస్‌తో పోరాడేందుకు పటిష్ట వ్యూహాన్ని రూపొందించాలని సార్క్ దేశాల నేతలకు పిలుపునిచ్చారు. కలిసికట్టుగా మనం ప్రపంచానికి ఓ ఉదాహరణగా నిలవవచ్చు, ఆరోగ్యకరమైన భూ మండలం కోసం కృషి చేయవచ్చు' అని మోదీ ఆ ట్వీట్‌లో ప్రతిపాదన చేశారు. భూ మండలమంతా కోవిడ్-19 నోవల్ కరోనా వైరస్‌తో యుద్ధం చేస్తోందని, దీనితో పోరాడేందుకు వివిధ స్థాయిల్లో ప్రభుత్వాలు, ప్రజలు ప్రయత్నిస్తున్నారని అన్నారు. మోదీ ప్రతిపాదనపై వెంటనే పాక్ స్పందించింది. ప్రపంచ, ప్రాంతీయ స్థాయిలో కరనో వైరస్‌ను సమన్వయంతో ఎదుర్కోవాలని, దీనిపై చర్చించేందుకు జరిగే సార్క్ దేశాల వీడియా కాన్ఫరెన్స్‌లో పాక్ పాల్గొంటుందని ఆ దేశ విదేశాంగ శాఖ ప్రతినిధి అయిషా ఫరూఖీ ధ్రువీకరించారు. తమ దేశం తరపున ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ప్రత్యేక సహాయకుడు జాఫర్ మీర్జా హాజరవుతారని ఆమె తన అధికార ట్విట్టర్ ఖాతాలో పేర్కొన్నారు.

## అప్పుడే పుట్టిన శిశువుకి కరోనా

ఉన్నప్పుడు సోకిందా, లేక పుట్టిన వెంటనే సోకిందా అన్న కోణంలో వైద్యులు నిర్ధారించడానికి ప్రయత్నిస్తున్నారు. తల్లి, బిడ్డ ఇద్దరిని వేర్వేరు ఆస్పత్రుల్లో ఉంచి చికిత్స అందిస్తున్నారు. కాగా.. శనివారం నాటికి యూకేలో కరోనా వైరస్ సోకిన కేసుల సంఖ్య 798కి చేరుకోగా, 10 మంది మృతి చెందారు.

# జనసందోహలతోనే కరోనా ముప్పు
## గీతం ఆస్పత్రి వైద్య నిపుణుడు డా.వేంకటేశ్వరరావు



సాగర్‌నగర్ : ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా వైరస్ దర చేరకుండా ఉండాలంటే ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు జన సందోహంగా ఒకే చోటకు చేరడం, గుంపులు, సామాజిక ఇతర సమావేశాలకు దూరంగా ఉండటం అవసరమని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికిల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) వైద్య నిపుణుడు డాక్టర్ కె.వెంకటేశ్వరరావు సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రీసెర్చి ఫోరం శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన కరోనా వైరస్ వ్యాప్తి-నివారణ అనే అంశంపై ప్రసంగించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం కరోనాకు ఏవిధమైన ఔషధం గుర్తించ లేదని కేవలం ముందు జాగ్రత్త చర్యల ద్వారానే వైరస్ వ్యాప్తి అరికట్టవచ్చు నన్నారు. 1918 సంవత్సరంలో స్పానిష్ ఇన్ ఫ్లూ ఎమ్‌జా ద్వారా ప్రపంచంలో 50 మిలియన్ల జనాభా మరణించగా 2009 సంవత్సర కాలంలో స్వైన్‌ఫ్లూ ద్వారా 2 లక్షల మంది మరణించారని తెలిపారు. గతంలో చైనా లోనే వెలుగు చూసిన సార్స్ వైరస్ తర్వాత ప్రస్తుత కరోనా వైరస్‌లకు మూలం ఒక్కటే అని ఆయన పేర్కొన్నారు. చైనా నుంచి ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు ప్రయాణించిన వారితో కరోనా వైరస్ విశ్వవ్యాప్తం అయిందని ఆయన వివరించారు. ఒక విధంగా దిగుమతి అవుతున్న వైరస్‌గా దీనిని పేర్కొనవచ్చునన్నారు. జలుబు, దగ్గు, వంటి నొప్పులు, జ్వరం ఉన్నవారి నుంచి దూరంగా ఉండటం, శరీర శుభ్రత పాటించడం, చేతులను నీటితో, సబ్బుతో కడుక్కోవడం కరోనాను దూరం చేస్తుందని తెలిపారు. కరోనా బారిన పడినవారు, చికిత్స అందిస్తున్న వైద్య సిబ్బందికి మాత్రమే మాస్కులు అవసరమని మిగిలిన వారు చేతి రుమాలుతో శుభ్రత పాటిస్తే చాలునని ఆయన సూచించారు. ఆందోళనతో ప్రతి ఒక్కరు మాస్కలను కొనడం వల్ల అసలు రోగులకు అవసరం అయిన సందర్భంలో మాస్క్ లభించదని అది మరింత ప్రమాధకరమని పేర్కొన్నారు.కరోనా వ్యాప్తి పట్ల ప్రజలలో అవగాహన కలిగి తగిన జాగ్రత్తలు పాటిస్తే అది ఔషధం కంటే ఎక్కువగా పనిచేస్తుందన్నారు.

కార్యక్రమంలో రిసెర్చి ఫోరం కార్యదర్శి పొఫెసర్ ఎస్.గణపతి అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ కరోనా పట్ల గీతం విశ్వవిద్యాలయం తీసుకున్న జాగ్రత్తలును వివరించారు. కార్యక్రమంలో జిమ్‌సర్ ప్రిన్సిపాల్ జ్యోతి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి అభ్యర్థులకు బి ఫారంలు అందజేసిన మంత్రి అవంతి



భీమునిపట్నం : స్థానిక అవంతి క్యాంపు కార్యాలయం లో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతులు మీదుగా జీవీఎంసీ ఎన్నికలలో పోటీచేస్తున్న 1 వార్డ్ అభ్యర్థిని అక్రమాని పద్మావతి, 2 వార్డ్ అభ్యర్థిని శిల్ల సరళ రెడ్డి, 3 వార్డ్ అభ్యర్థిని మైలపల్లి భారతి,

4వ వార్డ్ అభ్యర్థి దౌలపల్లి ఏడుకొండలరావు (కొండ బాబు) లకు శనివారం బి-ఫారంలు అందజేశారు.

ఈ కార్యక్రమం లో శిల్లా కరుణాకర్ రెడ్డి , జీరు వెంకటరెడ్డి సీనియర్ నాయకులు చిల్ల భాస్కర్ రెడ్డి , చిల్ల శేఖర్ రెడ్డి, హరికిరణ్ రెడ్డి , మూడవ వార్డ్ నాయుకులు మైలపల్లి. షణ్ముఖరావు, అల్లిపిల్లి.నరసింగరావు,వాసుపల్లి కొండబాబు, కదిరి ఎల్లాజీ, ఆర్.ప్రభాకర్ నాయుడు, జి సన్యాసిరావు, ఎం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు
## *జాయింట్ కలెక్టర్ ఎల్. శివ శంకర్*



విశాఖపట్నం : జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని ఆర్ ఓ, పోలింగ్ అధికారులను జాయింట్ కలెక్టరు ఎల్ శివ శంకర్ ఆదేశించారు. శనివారం ఉడా చిల్డ్రన్స్ ఎరీనా లో జరిగిన శిక్షణా తరగతులలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమ నిబంధనలు పూర్తిగా అవగాహన చేసుకోవాలని, చిన్న పొరపాటు కూడా ఆస్కారం ఇవ్వకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలని చెప్పారు. ఏదైనా అనుమానం ఉన్నట్లయితే పై అధికారుల సలహాలను తీసుకోవాలన్నారు. అయితే ఎన్నికల ప్రక్రియ భిన్నంగా ఉంటుందని నామినేషన్లు, పోలింగ్ ప్రక్రియ పై అభ్యర్థులకు అవగాహన కల్పిస్తూ సమర్థవంతంగా నిర్వహించాల్సి ఉంటుంది అన్నారు. ఈ ఎన్నికలు బ్యాలెట్ ద్వారా జరుగుతుందని గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్ లను ఎన్నుకోవాలి ఉంటుందన్నారు. సర్పంచ్ అభ్యర్థులకు గులాబీ రంగు, వార్డు మెంబర్లకు తెలుపు రంగు బ్యాలెట్ పేపర్ లను ఎంపిక చేశారని చెప్పారు. ప్రతి ఓటరు 2 ఓట్లు వేయవలసి ఉంటుందని, రెండు ఓట్లను సంబందించిన బ్యాలెట్ బాక్సుల లో వేసేలా ఓటర్లకు తెలియజేయాలన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం సవాల్ గా ఉంటుందని నియమ నిబంధనలు అన్ని పూర్తిగా అర్థం చేసుకోవాలని ఏమాత్రం తడబాటు కు వీలు లేకుండా ధైర్యంగా ఎన్నికల నిర్వహించాలన్నారు. పంచాయతీలలో నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ అనంతరం వారికి చిహ్నాలు కేటాయింపు ఫేస్ - 1 గాను, నిర్వహణ, ఫలితాల ప్రకటన ఫేస్ 2 గా ఉంటుంది అన్నారు. పార్టీ రహితంగా జరిగే ఎన్నికలు కాబట్టి అభ్యర్థుల పేర్లను బట్టిచిహ్నాలు కేటాయింపు చేయవలసి ఉంటుంది అన్నారు. తక్కువ ఓట్లతో జరిగే ఎన్నికల మూలంగా మెజారిటీలు కూడా స్వల్పంగా ఉంటాయని ఓట్ల లెక్కింపు చాలా జాగ్రత్తగా చేయవలసి ఉంటుంది అన్నారు. పోలింగ్ కేంద్రంలో నిబంధనల ప్రకారం అన్ని అమర్చుకోవాలని, ఎటువంటి ఒత్తిడులకు తావివ్వకుండా నిష్పక్షపాతంగా నిర్వహించిన నాడే ఎన్నికలు విజయవంతమవుతాయి అని చెప్పారు. ఈ సమావేశంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి డీకే బాలాజీ, జిల్లా పంచాయతీ అధికారి ఆర్ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ మారుకవలస శ్రీ చైతన్య కాలేజి లో విద్యార్థుల మధ్య ఘర్షణ



మధురవాడ : మహా విశాఖ ఐదోవ వార్డు పరిధి మారికవలస దరి శ్రీ చైతన్య కాలేజి వాల్మీకి కేంపస్ లో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఓ విషయంలో జూనియర్ కి సినియర్ ఇంటర్ విద్యార్థులు లకు మధ్య గోడవ జరగటం తో జూనియర్ విద్యార్థులు కేంపస్ అధ్వర్యంలో నిరసనకు దిగారు.

సమాచారం అందుకొన్న పీఎంపాలెం పోలిసులు విద్యార్థు లకు సర్దిచెప్పి వాళ్ళ గదులకు పంపించేసారు, ఆనంతరం పరీక్ష ఉన్న నేపధ్యంలో వారి మధ్య ఎటువంటి ఘర్షణ జరుగకుండా పోలిసులను ఏర్పాటు చేసారు, పోలిసులు విచారణ చేసి తగిన చర్యలు తీసుకొంటామన్నారు.



దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ నుంచి
బి. ఫారం అందుకుంటున్న 42వ వార్డు టీడీపీ మహిళా అభ్యర్థి నున్న సునీత

# జివిఎంసి ఎన్నికల్లో నియమించిన ఎన్నికల సిబ్బమదికి శిక్షణా తరగతులు నిర్వహణ



విశాఖపట్నం, :- జివిఎంసికి ఈ నెలలో జరుగుచున్న ఎన్నికలు నిర్వహణ నిమిత్తం 4192 మంది పి.ఓలు, ఎ.పి.ఓలుగా పోలింగు సిబ్బందిని నియమించారు. నియమించిన పోలింగ్ సిబ్బందికి రెండు బ్యాచ్‌లలో, మూడు విడతలుగా వరకు జిల్లాలోగల 5 ప్రాంతాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాడేరు, నర్సీపట్నం, అరకువేలి, డా.రావు గోపాలరావు కళాక్షేత్రం, అనకాపల్లి, విశాఖపట్నం స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం నందు నిర్వహణకు జిల్లా ఎన్నికల అధికారులు నిర్ణయించారు. అందులో భాగంగా మొదటి బ్యాచిలో 2150 మందికి మూడురోజుల శిక్షణా కార్యక్రమం ఈ రోజు 5 ప్రాంతాలలో ప్రారంభమైనవి. 32 మంది మాస్టర్ ట్రయినీల ఆధ్వర్యంలో, 10 మంది సెంటర్ ఇన్‌ఛార్జిలు, ముగ్గురు నోడల్ ఆధికారులు పర్యవేక్షణలో శిక్షణా తరగతులు జరుగుచున్నాయి.

ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా జరిగేందుకుగాను పోలింగు సిబ్బందికి ఎన్నికల నియమ నిబంధనలుపై తర్ఫీదు, బ్యాలట్ బాక్సు వినియోగించడం బ్యాలట్ పేపరు వినియోగం, ఇతర ఎన్నికల సామాగ్రి వినియోగం మొదలగు విషయాలను మాస్టర్ ట్రయినీలు వివరంగా బొధించారు. విశాఖపట్నం స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం నందు జిల్లా జాయింటు కలెక్టరు ఎల్.శివశంకర్, అనకాపల్లి సెంటర్ నందు జివిఎంసి అదనపు కమిషనర్ తమీమ్ అన్సారియా, వి‌ఎంఆర్‌డిఏ అదనపు కమిషనర్ డా.మనజీర్ జిలానీ సమూన్ పాల్గొని పోలింగు సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఈ శిక్షణా కార్యక్రమాల్లో జివిఎంసి ఎన్నికల శిక్షణా తరగతుల నోడల్ అధికారులు, జాయింట్ డైరక్టర్ (అమృత్) జి.సత్యనారాయణ, డిపిఓ ఆర్.వి.రమణ, బాల్యం ప్రాజెక్టు అధికారి రత్నకుమార్, ఇంకనూ సెంటర్ ఇన్‌ఛార్జిలు, మాస్టర్ ట్రయినీలు తదితరులు పాల్గోన్నారు.

# 5వ వార్డులో టీడీపీ అభ్యర్థి ప్రచారం



మధురవాడ : జీవీఎంసీ ఎన్నికల వేళ ప్రచార హోరు మొదలైంది మధురవాడ 5 వ వార్డ్ పరిధి పరదేశిపాలెం లో విస్తృత ప్రచారం చేసారు. ఆ వార్డ్ టీడీపీ అభ్యర్థి మొల్లి హేమలత ఇంటింటికి తిరిగి వార్డ్ అభివృద్ధి కావాలంట సైకిల్ గుర్తు పై ఓటువేసి తనని గెలిపించాలని ఈ ప్రాంతం అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. పరదేశిపాలెం, బోయపాలెం JNNURM కాలొనీ తదితర ప్రాంతాల్లో నాయకులతో కలిసి ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మొల్లి లక్ష్మణ, వాండ్రసి అప్పలరాజు, బోయి శ్రీను, బోయి రమాదేవి, బోర సూరిబాబు, కొండల రాజు, నాయుడు, నాగోతి సత్యనారాయణ, ఈగల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారపర్వంలో వంశీకృష్ణ బిజీ.. బిజీ..



విశాఖపట్నంః శనివారం 21 వార్డు నుంచి జీవీఎంసీ కార్పొరేటర్ వైసీపీ అభ్యర్థిగా వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రచారం చేశారు. కొయ్యవీధి, రెల్లివీధి ,కనకమ్మ గుడి ప్రాంతాల్లో పర్యటించి, వైస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ, పార్టీని గెలిపించాలని కోరారు. గత 15 సంవత్సరాలుగా స్థానిక ప్రజలతో ఉన్న సంబంధాలను గుర్తించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వైసీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా ఎన్నికలు నిర్వహించాలి

శ్రీకాకుళం: గ్రామ, వార్డు వాలంటీర్లు రాజకీయాలకు అతీతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అథారిటి జె నివాస్ శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ, వార్డు వాలంటీర్లు రాజకీయ పార్టీలు, అభ్యర్దులకు సహకరిస్తున్నారని, ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారని రాష్ట్ర ఎన్నికల సంఘానికి అందిన పిర్యాధుల మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని కలెక్టర్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం జీతాలు, వేతనాలు, పారితోషికం చెల్లిస్తూ., కొన్ని విధులు, బాధ్యతలను అప్పగించడం జరిగిన ఏ వ్యక్తి రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనరాదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది ఆయన పేర్కొన్నారు.


**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION** VIZAG ...ahead

Tender Notice No.23/2019-20/EE(PL&C)/GVMC, Dt:12-03-2020 (Item 1 to 9)

| | | |
|---|---|---|
| 01. Number of Works | : | 09 Nos (Nine) |
| 02. Value of Works (ECV) | : | Rs.1,23,41,569/- |
| 03. Down Loading Starting Date | : | 12-03-2020 @ 09.00 PM |
| 04. Down Loading End Date | : | 27-03-2020 @ 02.30 PM |
| 05. Last date of submission of bid | : | 27-03-2020 @ 03.00 PM |
| 06. Date of opening Tenders | : | 27-03-2020 @ 03.01 PM |

Further details at http://www.apeprocurement.gov.in

O/o the Executive Engineer (PL&C), GVMC — For COMMISSIONER GVMC

స్వచ్ఛ ఆంధ్ర — స్వచ్ఛ విశాఖ

**FINANCE**
ఒన్లీ రిటైర్డ్ పెన్షనర్లకు మాత్రమే
రూ. 30వేల నుండి 3 లక్షల వరకు
విశాఖ నుండి విజయవాడ వరకు
మధ్యలో ఎక్కడైనా సరే స్పాట్ ఫైనాన్స్
(with A/c Pay) చేయబడును.
JK అసోసియేషన్ సర్వీసెస్
Govt. Reg. No. 136/2009 (నో బ్రోకర్స్)
96665 47338

**బిజినెస్ ఆఫర్**
అవగాహన కోసం రాజమండ్రి వచ్చి రూ.1650లతో కొన్నవారికి, కొనిపించిన వారికి బహులాభాల అపూర్వ అవకాశం.
9393068546, 6300172408

**EDUCATION**
PASS GUARANTEE COACHING
(For Discontinued Candidates)
BA/B.Com/B.Sc
MA/M.Com/M.Sc
Dip/B.Tech/Inter/10th
98662 27171
98487 21118

# వెంకన్నపాలెంలో 15 కిలోల గంజాయి పట్టివేత

చోడవరం : మండలంలోని వెంకన్నపాలెం జంక్షన్ వద్ద సుమారు 15 కిలోల గంజాయిని చోడవరం పోలీసులు పట్టు కున్నారు. చోడవరం నుంచి అనకాపల్లి వైపు ద్విచక్రవాహనంపై గంజాయిని తరలిస్తుండగా, వాహనాలను తనిఖీలు చేస్తున్న పోలీసులకు పట్టుబడటంతో యువకుడిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు.

**డాక్యుమెంట్ పోయినది**

గోగుల పద్మావతి W/o. గోగుల రాజారావు అనే నేను ఫిబ్రవరి నెల 28వతేదీన జగదాంబ జంక్షన్ నుండి ఇసుకతోట వద్ద నున్న మా ఇంటికి బైక్‌పై వెళ్తుండగా మార్గం మధ్యలో మా యొక్క డాక్యుమెంట్ పడిపోయినది.
డాక్యుమెంట్ నెంబరు:
1501/2007
దొరికినవారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

G.పద్మావతి
W/o. G.రాజారావు
D.No. 54-4-2, Ramalayam Street,
H.B.Colony, Isukathota,
Visakhapatnam-530022
Cell Ph: 9000905800

# గొలుగొండ ప్రాదేశిక ఎన్నికల అభ్యర్థులు వీరే

గొలుగొండ : నామినేషన్ల ఉపసంహరణ అనంతరం గొలుగొండ ప్రాదేశిక ఎన్నికల అభ్యర్థులు జాబితాను అధికారులు వెల్లడించారు. పాత కేడిపేట వైసిపి అభ్యర్థి గజ్జెల మణికుమారి, టీడీపీ అభ్యరి గళ్ల భూలక్ష్మి, జనసేన నుంచి తుచ్చా చిన్నమ్మలు, ఎఎల్‌పురరా1 వైసిపి మావూరి కృష్ణ, టీడీపీ గొంప అప్పలరాజు, ఎఎల్‌పురరా2 వైసిపి రుత్తల శివరామకృష్ణ, టీడీపీ నుండి వనమల నాయుడు, ఎఎల్‌పురరా3 వైసిపి చింతలబుల్లిప్రసాద్, టీడీపీ చింతల నారాయణమూర్తి, లింగంపేట వైసిపి గొంతిన వరలక్ష్మి, టీడీపీ అగ్రహారపు భాగ్యలక్ష్మి, చోద్యం వైసిపి సుర్ల ఆదినారాయణ, టీడీపీ నాతిరెడ్డి అప్పలనాయుడు, కొత్తమల్లంపేట వైసిపి బడ్డు సీత, టీడీపీ బడ్డు రమణి, గొలుగొండ వైసిపి చేపల చినపాప, టీడీపీ కొమరవోలు రాజేశ్వరి, జనసేన బోయిన బాలకుమారి, బిజెపి నెక్కల రాజబాబు, సిపిఎం బుగ్గ లక్ష్మి, ఇండిపెండెంట్ అభ్యర్థి కసిపల్లి భవాని, పాతమల్లంపేట వైసిపి సామల యమున, టీడీపీ నిలాపు నూకరత్నం, జోగుంపేట వైసిపి జక్కు నాగమణి, టీడీపీ సుర్ల రమణమ్మ, చీడిగుమ్మల వైసిపి లెక్కల అప్పల నాయుడు, టీడీపీ కామిరెడ్డి గోవింద, జనసేన షేక్ రహీమ్ అబ్దుల్లా, గుండు పాల వైసిపి కొరుప్రోలు నూకరత్నం, టీడీపీ పాడిశెట్టి సీతమహాలక్ష్మి, కొత్త ఎల్లవరం వైసిపి వలగల పెదదేముడు, టిడిపి వలగల చంటి, జనసేన ఈర్లె నూకరాజు, పాకలపాడు వైసిపి ముకల వరలక్ష్మి, బిజెపి కిల్లాడ సోములమ్మ, ఏటిగైరంపేట వైసిపి కొమ్మిశెట్టి రమణమ్మ, టిడిపి చింతల సుర్య కాంతంలు బరిలో ఉన్నారు. 11 స్థానాలో వైసిపి, టీడీపీ పోటీ పడుతుండగా మూడు స్థానాల్లో త్రిముఖ పోటీ ఎదురవుతుంది.

## వచ్చేనెల 1నుంచి ఇంటింటికీ నిత్యావసర సరుకులు

కోటవురట్లః వచ్చే నెల ఒకటి నుంచి రేషన్ కార్డుల లబ్ధిదారులకు ఇంటింటికీ నిత్యావసర సరుకులను అందజేస్తామని తహశీల్దార్ రామారావు తెలిపారు. మండలంలో సుమారు 19281 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. వాటిలో 1377 మంది లబ్ధిదారుల రేషన్ కార్డుల్లో వివరాలు తప్పులు దొర్లాయన్నారు. వాటిపై విచారణ చేసి, అర్హత గల వారికి సరుకులను అందిస్తామన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE VII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM**
**A.S.No.137/2018**

**Between:**
**Sri B.S.Sundara Rao** ...Appellant/Plaintiff
**And**
**Sri B.Veerabhadra Swamy & others** ...Respondents/defendants

**Notice to:**
**R-1) Sri. Balla Veerabhadra Swamy, S/o.Late Parvateesam, Hindu, Aged 74 years, Residing at D.No.2-190, Up-Stairs Portion, Srinivasa Nagar, Gopalapatnam, Visakhapatnam-530 027.**
**R-2) Sri.Y.V.Ganeswara Rao, Hindu, Aged 75 years, Residing at D.No.2-188, Srinivasa Nagar, Gopalapatnam, Visakhapatnam-530 027.**
**R-3) Sri.Ashok Bose, Hindu, Aged 75 years, Residing at D.No.2-1919, Srinivasa Nagar, Gopalapatnam, Visakhapatnam-530 027.**

**NOTICE**

Please take notice that the above appeal preferred by the plaintiff to set-aside the decree and judgement dt.21-09-2017, in O.S.No.447/2013 on the file of the Honourable V Additional Senior Civil Judge, Visakhapatnam, which was filed for declaration of the plaintiff title over the suit schedule property and the same is posted to **24-03-2020** for notice to the respondents 1 to 3 and hearing. If you have any objection please attend before the above Honourable court on **24-03-2020 at 10-30 A.M.,** inperson or through your agent/Advocate without fail, otherwise the matter will be decided in your absence.

Visakhapatnam
Date: 06-03-2020

**J.A.Naidu**
**Advocate & Addl. Public Prosecutor**
**12th Addl. District & Sessions Judge Court**
**Door No.12-18-1, Prakasaraopeta**
**Near Jagadamba Jn., Visakhapatnam-2**
**Mobile : 94404 28782, 77022 57730**

# 'ఆధునిక బోధనా విధానాలు' అంశంపై ప్రసంగం



ఆంధ్రాయూనివర్శిటీ : బోధన, అభ్యాసన విధానాలలో ఆధునిక పోకడలను ఆకళింపు చేసుకోవాలని ఏయూ సాఫ్ట్ స్కిల్స్ శిక్షకులు చల్లా కృష్ణవీర్ అభిషేక్ అన్నారు. తగరపువలస శారదా పబ్లిక్ స్కూల్లో శనివారం ఆయన 'ఆధునిక బోధనా విధానాలు' అంశంపై ప్రసంగించారు. శాస్త్రీయ అంశాలను సులభంగా ఆకళింపు చేసుకునే విధంగా నూతన బోధన విధానాలు ఉపకరిస్తున్నా యన్నారు. ముందుగా విద్యార్థుల అవసరాలు, స్థాయిని అధ్యాపకులు గుర్తిచాల్సిన అవసరం ఉంద న్నారు. భావోద్వేగ బోధన విధానాలు విద్యార్థులలో ఆసక్తిని పెంపొందించి, అభ్యసనాన్ని సులభతరం చేస్తున్నాయని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల సంచాలకులు డాక్టర్ అనుపమ జ్యోతిర్మయి, చైర్మన్ ఎస్.ఏ.చంద్రమౌళి, డాక్టర్ సాధిక్ ఆలమ్, శ్రీదేవి, ఉమాశంకర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల తరపున అభిషేఖ్‌ను సత్కరించారు.

# 29వవార్డులో 'మన్యాల' శ్రీనివాస్ అడుగడుగునా జైజైలు



విశాఖపట్నం : 29వ వార్డు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి మాజీ అధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి యువ జన విభాగం మన్యాల శ్రీనివాస్ 29వ వార్డు స్వతంత్ర అభ్య ర్థిగా శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. శనివారం 29వ వార్డులో ఓటర్లను కలుసు కున్నారు. మన్యాల శ్రీనివాస్ తనకు ఒక అవకాశం ఇప్పించమని అభ్యర్థులను కోరారు.

29వ వార్డు ముఖ్య ప్రాంతాలైన అంగటిదిబ్బ రామ జోగిపేట పరిసర ప్రాంతాలలో ప్రచారం కొనసాగిస్తున్నారు.

ఈ కార్యక్రమానికి ప్రజలు మహిళలు, యువ కులు పెద్దఎత్తున హాజరై మన్యాల శ్రీనివాస్‌కి బ్రహ్మరథం పడుతున్నారు.

# గెలుపే లక్ష్యంగా వైసీపీ కార్యకర్తలు పనిచేయాలి



అనకాపల్లి : స్థానిక గవరపాలెం సంతబయల పెదరామస్వామి కళ్యాణ మండపంలో శనివారం 80 వార్డు వైసీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానకి ముఖ్య అతిధిగా దాడి రత్నకర్ హాజరై మాట్లాడుతూ జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. 9 నెలల్లో 90 శాతం హామీలను నెరవేర్చిన ఘనత జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రతీ ఒక్క కుటుంబానికి లబ్ది చేకూరిందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని అన్నారు. 80వ వార్డు కార్పోరేటర్ అభ్యర్థిగా వైసీపీ నుంచి పోటీ చేస్తున్న కొణతాల నీలిమాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

ఈ కార్య క్రమంలో వైసీపీ నాయకులు కొణతాల భాస్కరరావు, ఆళ్ల నాగేశ్వరారవు, కాండ్రేగుల శ్రీరామ్, కోరిబిల్లి ఆరుద్ర, కోరిబిల్లి పరి, కర్రి అప్పాజీ, దొడ్డి చంద్ర, బొడ్డేడ శంకరరావు, మళ్ల రాజు, కర్రి శివన్నారాయణ, కర్రి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

# 81వ వార్డులో పర్యటించిన ఎంపీ సత్యవతమ్మ



అనకాపల్లి : వైసీపీ ప్రభుత్వంలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ఎంపీ డాక్టర్ సత్యవతి అన్నారు. శనివారం పట్టణంలో 81 వార్డులో కార్పొరేటర్ అభ్యర్థిగా వైసీపీ నుంచి పోటీ చేస్తున్న పీలా లక్ష్మీ సౌజన్యకు మద్దతుగా నిర్వహించే ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొ న్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసీపీ అభ్య ర్థులను అత్యధిక మెజా ర్టీతో గెలివించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయ కులు వైసీపీ కార్యకర్తలు, ప్రజలు, తది తరులు పాల్గొన్నారు.

**IN THE HON'BLE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM**
**A.S. 278/2017**

Between :
Sri Pilla Papa Rao ...Appellant
And
Sri Dubasi Chandramouli & others ...Respondents

**NOTICE**

To,
**Respondent No.3 :**
**Sri Mekala Devadas,** S/o.Subba Rao,
Hindu, aged 46 years, R/at Qtr No.124, Type-III,
Port Quarters, Saligramapuram, Visakhapatnam.

Please take notice that the above named Appellant filed appeal against you by challenging the decree and judgement passed by the Hon'ble Junior Civil Judge Court, Bheemunipatnam in O.S.154/2004, dt.28-03-2016. The matter stands posted to **16-04-2020** for your notice and appearance. So you are hereby informed to appear before the Hon'ble VII Addl. District Judge Court, Visakhapatnam on **16-04-2020** at 10:30 A.M. either in person or through an Advocate, failing which an exparte order will be passed against you.

(By Order of the Hon'ble VII Addl. District Judge Court at Visakhapatnam)

**BEVARA SATYANARAYANA,**
**BEVARA (K) DEEPTHI SREE**
**Advocates**
Visakhapatnam.Cell : 9440527406

**IN THE HON'BLE COURT OF THE ADDL. FAMILY JUDGE AT : VISAKHAPATNAM**
**F.C.O.P.569/2019**

Between :
Chilla Vijaya and another ...Petitioners
And
Badithaboyina Mangamma ...Respondent

**NOTICE**

**To, The Respondent :**
**Badithaboyina Mangamma,** W/o. Late Sanyasi Rao,
D/o. Vengali Venkanna, aged about 38 years,
R/at. D.No.5-19, Peda Nandipalli Village,
Devarapalli Post, Visakhapatnam District
Presently staying in D.No.8-63-86, Chillapeta,
Bheemunipatnam Mandal, Visakhapatnam District.

Please take notice that in the above suit that the plaintiffs filed the above suit against you for declaration that the marriage of the 1st petitioner with Chilla Dharma Reddy dated 16-08-1998 is valid and she is the legally wedded wife of Chilla Dharma Reddy and other relief's and the same is stands posted to **26-03-2020** for your notice and appearance. So you are hereby informed to appear before the Hon'ble Addl. Family Judge Court at Visakhapatnam on **26-03-2020 at 10:30 A.M.** either in person or through an Advocate failing which exparte order passed against you and also the matter will be decided exparte.

(By Order of the Hon'ble Court)
**N. JANARDHANA RAO,**
**POTHINA HARI SHANKAR**
Advocates
Near Car Shed Jn., Madhurawada
Visakhapatnam, Cell: 8332889953

# భీమిలీ జీవీఎంసీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు ఓటర్ల వివరాలు

భీమునిపట్నం : భీమిలి మున్సిపాలిటీ జీవీఎంసీలో విలీనం అయిన తర్వాత మొట్టమొదట సారి ప్రతిష్టాత్మకంగా జరగనున్న ఎన్నికలలో నాలుగు వార్డులకు ఉన్న పోలింగ్ కేంద్రాలు మరియు మొత్తం ఓటర్ల వివరాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి త్రినాధస్వామి, సహాయ రిటర్నింగ్ అధికారి పి.శ్రీనివాసరావు తెలియజేశారు.

| వార్డు. | పురుషులు. | మహిళలు. | ఇత | మొత్తం |
|---|---|---|---|---|
| 1 | 7,353 | 7,725 | | 15,078 |
| 2 | 6,582 | 6,720 | 0 1 | 13,303 |
| 3 | 7,151 | 7,424 | | 14,575 |
| 4 | 8,983 | 9,094 | 01 | 18,078 |

నాలుగు వార్డులకు గానూ మొత్తం పోలింగ్ కేంద్రాలు 54 కాగా 1వ వార్డుకు 13 పోలింగ్ కేంద్రాలు, 2వ వార్డుకు 11 పోలింగ్ కేంద్రాలు 3వ వార్డుకు12 పోలింగ్ కేంద్రాలు, 4వ వార్డుకు18 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

# 21న యానాం కవితోత్సవం

యానాం : ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా గా ఈనెల 21న యానాం కవితోత్సవం నిర్వహించనున్నట్లు కవిసంధ్య అధ్యక్షులు లు డాక్టర్ శిఖామణి, ఉపాధ్యక్షులు దాట్ల దేవదానం రాజు తెలిపారు. కేంద్ర సాహిత్య అకాడమీ (న్యూఢిల్లీ), కవి సంధ్య యానాం సంయుక్తంగా స్థానిక కామిశెట్టి వారి వీధి లోని గీతా భవనంలో నిర్వహించనున్నారు. ఈ సాహిత్య కార్యక్రమంలో పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క ృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ప్రారంభ సభలో సరస్వతి సమ్మాన్ గ్రహీత, కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి కన్వీనర్ కే.శివారెడ్డి కీలకోపన్యాసం చేయనున్నారు. ప్రముఖ కవులు డాక్టర్ పాపినేని శివశంకర్, దర్భశయనాం శ్రీనివాసాచార్య, నామాడి శ్రీధర్, డాక్టర్ యాకుబ్, జీ.లక్ష్మి నరసయ్య, డాక్టర్.ప్రసాద్ మూర్తి, డాక్టర్ కాళ్ళకూరి శైలజ, డాక్టర్ చల్లపల్లి స్వరూప రాణి, ఖాదర్ మొహియుద్దీన్ తదితర కవులు ఆయా అంశాలపై ప్రసంగించనున్నారు. యానాం కవితోత్సవం సందర్భంగా కవిసంధ్య, ఆంధ్రి కుటీరం పల్లిపాలెం సంయుక్తంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి కవితల, పద్యాల పోటీ లలోని విజేతలైన ఆయా కవులకు సభలో బహుమతులను అందించనున్నారు. కవిత్వంలో భాగంగా యువ కవి సమ్మేళనం నిర్వహించనున్నారు జిల్లా ఏపీ, తెలంగాణలలోని కవులు రచయితలు పాల్గొన్నారు. ఈ సభలో సాహితీ ప్రియులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని శిఖామణి కోరారు.



గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్‌లో 33వ వార్డు టీడీపీ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్నవిల్లూరి తిరుమల దేవి చక్రవర్తికి తమ అమూల్యమైన, అతి పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ప్రార్థన.

# వైసీపీ అభ్యర్థులను గెలిపించండి

## దాడి రత్నాకర్



అనకాపల్లి : జీవీఎంసీ అనకాపల్లిజోన్ పరిధిలోగల ఐదు వార్డులలో వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ అన్నారు. శనివారం 81 వార్డు అభ్యర్థి పీలా లక్ష్మీ సౌజన్య నివాసం వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలైన 9 నెలల్లో 90 శాతం పనులు పూర్తి చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగంగా ప్రతీ ఒక్క కుటుంబానికి లబ్ది చేకూరనుందన్నారు. వైసీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వాలంటరీ వ్యవస్థను నిర్మించి ప్రజల వద్దకే సంక్షేమ పదకాలను ప్రభుత్వం చేరవేస్తుందన్నారు. గతంలో అధికారుల చుట్టూ ప్రజలు తిరిగే వారని, ఇప్పుడు అధికారులే మీ ఇంటి చుట్టూ తిరుగుతున్నారంటే దానికి కారణం జగన్ ప్రభుత్వమేనని అన్నారు. రాజకీయ పీలా వెంకటజగ్గారావుది రాజకీయ నేపద్యం కలిగిన కుటంబం అని అన్నారు. అలాంటి కుటంబం నుంచి వచ్చిన 81 వ వార్డు వైసీపీ అభ్యర్థిగా పీలా లక్ష్మీ సౌజన్యను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అనకాపల్లి జోన్ సమన్వయకర్త దాడి జయవీర్, వైసీపీ నాయకులు ఆళ్ల నాగేశ్వరరావు, సూరిశెట్టి రమణ అప్పారావు,దాడి ఈశ్వరరావు, పీలా శ్యామ్, పీలా రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఏర్పాట్లు

నాతవరం : స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతమైన వాతా వరణం జరిపేందుకు పోలీసుశాఖ సిద్ధంగా ఉందని నాతవరం ఎస్సై జె.రమేష్ అన్నారు. ఆయన సరుగుడు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై స్థానిక విలేక రులతో మాట్లాడుతూ మండలంలో ముందస్తు చర్యల్లో భాగంగా 435 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు.

# విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి- ఎమ్మెల్యే అధీప్‌రాజ్

## 19 మంది ఎంపీటీసీ అభ్యర్థులకు బి-ఫామ్‌లు పంపిణీ



సబ్బవరం : స్థానిక సంస్థల ఎన్నికలలో వైసిపి పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, పార్టీ బలోపే తానికి కృషి చేయాలని పెందుర్తి ఎమ్మెల్యే అధీప్‌రాజ్ అన్నారు. మండల కేంద్రంలోని శనివారం స్థానిక సీతా రామాలయం వద్ద ఎంపీటీసీ అభ్యర్థులకు పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని బి ఫామ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీ అభ్యర్థులు, ఎంపీపీ, జడ్పిటిసి తో పాటు సర్పంచ్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించే బాధ్యత కార్యకర్తలు ,నాయకులు పైనే ఉందన్నారు. అపోహలకు తావివ్వకుండా లా అండ్ ఆర్డర్ కు భంగం కలిగించకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు .ఈ సందర్భంగా ఆయన 19 మంది ఎంపీటీసీ అభ్యర్థులకు ఆయన చేతుల మీదగా బి ఫామ్ లు అందజేశారు .వీరిలో అమృతపురం ఎంపీటీసీ అభ్యర్థి సింగంపల్లి శ్రీనివాసరావు, అంతకాపల్లి ఎంపీటీసీ అభ్యర్థి చొక్కాకుల గోవిందా, అరిపాక అభ్యర్థి దాడి వెంకట సూర్య ఝాన్సీ లక్ష్మి, ఆసకపల్లి ఎంపీటీసీ అభ్యర్థి కర్రి అప్పారావు, బంగారమ్మ పాలెం ఎంపిటిసి అభ్యర్థిగా రాపేటి అరుణ, భోదివలస ఎంపీటీసీ అభ్యర్థి ఉగ్గిన లక్ష్మి ,గొల్లలపాలెం ఎంపిటిసి అభ్యర్థి దాసరి లక్ష్మి, గోటివాడ ఎంపీటీసీ అభ్యర్థి విరోతి కనకమహాలక్ష్మి గుల్లిపల్లి ఎంపిటిసి అభ్యర్థి బోకం సూర్యకుమారి, మల్లునాయుడుపాలెం గొర్లి కనకరాజు ,మొగలిపురం గండి మహాలక్ష్మి, నారపాడు మామిడి లక్ష్మి, పైడివాడ అగ్రహారం పి రమేష్ నాయుడు ,సబ్బవరం ఎంపీటీసీ-1 అభ్యర్థి వై లక్ష్మి, సబ్బవరం ఎంపిటిసి-2 అభ్యర్థి బైలపూడి దేముడుబాబు, సబ్బ వరం ఎంపిటిసి.-3 అభ్యర్థి సబ్బవరపు శ్రీనివాస్, సబ్బవరం ఎంపీటీసీ-4 అభ్యర్థి గొర్లి అమ్మాజీ తవ్వవానిపాలెం ఎంపిటిసి అభ్యర్థి బోకం బాలకృష్ణ, వంగలి గవర తులసికుమారి కి బి ఫామ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కోటన రాము, మాజీ ఆర్ ఈ సి ఎస్ డైరెక్టర్ సబ్బవరపు నారాయణమూర్తి, తుంపాల అప్పారావు బోకం రామనాయుడు, మండల సముద్రం, కర్రి బాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైసీపీకీ తొలి బోని నారపిన్ని చంద్రశేఖర్



అనకాపల్లి : స్థానిక సంస్థల ఎన్నికలను అధికార వైసీపీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందో అందరికి తెలుసు అయితే విశాఖ జిల్లాకు సంబందించి అనూహ్యంగా అనకాపల్లి మండలం కొత్త తలారివానిపాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు నారపిన్ని చంద్రశేఖర్ గొలగాం ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికై తొలి బోని కొట్టారు. చంద్రశేఖర్ ఇప్పటికే సిహెచ్ ఎన్ అగ్రహారం పిఎసిఎస్ డైరెక్టర్‌గా పనిచేసారు. రాజకీయాలలో చంద్రశేఖర్ వ్యూహాలు, ప్రతి ఘటనలు, స్పందనలు, అన్ని ప్రత్యేకమే. ఆ ఎంపీటీసీ స్థానానికి ఎన్నికలు జరిగినా కూడా చంద్రశేఖర్ విజయా నికి టోకా ఉండేది కాదు. అయితే టీడీతీ అసమర్థత కావచ్చు లేదా చంద్రశేఖర్ రాజకీయ నైపుణ్యత కావచ్చు మొత్తానికి ఆయన ఏకగ్రీవంగా పదవి దక్కించుకున్నారు. ఈయన జిల్లా వైసీపీ నాయకులందరికీ సన్నిహితుడుగా మెలుగుతుంటారు. అంతకు మించిన విషయమేమింటంటే సాక్షాత్తు సిఎం జగన్మోహన్‌రెడ్డి నోట నేరుగా చంద్రశేఖర్ అని పిలుపించుకోగల గుర్తింపు కూడా ఆయన తన పోరాటాల ద్వారా సంపాదించుకున్నారు. టీడీపీ హాయంలో భూకబ్జాలకు వ్యతిరేకంగా ఎంతో పోరాడి ప్రజలకు అండగా నిలిచారు.

పదవి ఉన్నా లేకపోయినా ప్రజల కోసమే పనిచేసే మనిషిగా పేరుగడించుకున్నారు. మొత్తానికి ఏదోలా చంద్రశేఖర్ జిల్లాలోనే సంచలన విజయం సాదించారు. అయితే ఈవిజయాన్ని వైసీపీ శ్రేణులు మహదానందంగా భావిస్తున్నాయి.

ఇకపోతే పట్టణంలో రింగ్ రోడ్ దగ్గర వైసీపీ కార్యాలయంలో ఎంపీ సత్యవతి, ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాధ్ సమక్షంలో చంద్రశేఖర్ గెలుపునకు సంబందించి విజయోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

# చోడవరం 25 ఎంపీటీసి స్థానాలకు 49 మంది అభ్యర్థులు

## *వైసీపీ 22, టీడీపీ 19, జనసేన 3, ఇండిపెండెంట్‌గా 5 గురు పోటీ*

చోడవరం : చోడవరం మండలంలోని 25 ఎంపీటీసి స్థానాలకు 49 మంది అభ్యర్దులు పోటీలో నిలచినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక విలేఖరులతో ఎం.పీడీవో దుర్గా శ్యామ్ సుందర్‌తో కలసి శనివారం ఆయన మాట్లాడుతూ మొత్తం 135 అభ్యర్దులు ధరఖాస్తు చేసుకోగా, చివరి రోజు నామినేషన్లు విత్ డ్రాలు అనంతరం వై.సీపి నుంచి 22, టీడీపీ నుంచి 19, జనసేన 3, ఇండిపెండెంట్ అభ్యర్దులుగా 5 గురు పోటీలో నిలిచారన్నారు.

**గ్రామాల వారీగా ఎంపీటీసీ ఎన్నికలకు పోటీలో నిలిచిన అభ్యర్దుల వివరాలు:-**

అడ్డూరు, యలమంచిలి పోతురాజు(వై.సిపి), యలమంచిలి రమేష్(టీడీపీ), అంభేరుపురం, దాడి సంధ్య(ఇండిపెండెంట్)దాడి వరలక్ష్మి(టీడీపీ),శరగడం లక్ష్మి(వై.సీపీ),అంకుపాలెం, యాళ్ళ నాగలక్ష్మి(టి.డి.పీ)కోరుకొండ తులసి(వై.సీపి), చాకిపల్లి, భైన కుమారి (వై.సి.పి), నేమాల పెంటమ్మ (ఇండిపెండెంట్) గజపతినగరం, బుద్ద గంగరాజు (వై.సి.పి)మళ్ళ చినప్పడు (ఇండిపెండెంట్), గాంధీ గ్రామం, గాడి కాసు(వై.సి.పి), తంగుడు బిల్లి నాగరాజు(టీడీపి), గవరవరం, పనతల శ్రీనివాస్ (వై.సి.పి), గండి మహేష్(టి.డి.పి), గోవాడ ఆడారి కోటి భూలోక నాయుడు (వై.సి.పి) పాలిమేర బాల గంగాధర్ (టిడిపి), గౌరీపట్నం, మంధా జగన్నాధరావు(వై.సి.పి),భైన చక్రధర్(జనసేన), మంగా వెంకట అప్పారావు(టిడిపి), పల్లేల వరహాలుబాబు (ఇండిపెండెంట్), జన్నవరం, కంచిపాటి సన్యాసిదేముడు(వై.సిపి)శేనాపతి అప్పారావు, (టిడిపీ), కె.గంధవరం, పల్లా సంతోషి(వైసిపి)బోడి వరలక్ష్మి (టిడిపి) ఖండిపల్లి, నందవరపు త్రిమూర్తులు (టిడిపి) గంజి నారాయణ మూర్తి (వై.సి.పి), లక్కవరం-1, వబలరెడ్డి సింహాద్రప్పడు (టిడిపి) మట్టా రాజినాయుడు (వైసిపి) లక్కవరం-2, అడ్డూరు మాధవి(టిడిపి) అకిరిలక్ష్మి(వైసిపి) రాయపురాజుపేట, దొడ్డి వెంకునాయుడు(వైసిపి)బుద్దా లక్ష్మి(టిడిపి), వెంకన్నపాలెం, పూడి రాజేష్(జనసేన), మురుకుతి రమణ(టిడిపి)నంబారు శ్రీను (వై.సి.పి) చోడవరం-1, యల్లపు శిరీష కరుణకుమారి(వైసిపి) బొబ్బిలి లక్ష్మి(టిడిపి),చోడవరం-3, పొట్నూరు అరుణ(వైసిపి)ఎలక పార్వతి(టిడిపి)చోడవరం-4, తానవరపు కాంచన(టిడిపి)పెంట్రెడ్డి రామలక్ష్మి(వై.సి.పి), చోడవరం-5, గొంప చంద్రకళ(వై.సిపి), కనికెళ్ల సుమ(ఇండిపెండెంట్)కొట్టపు రూపాదేవి(టిడిపి)చోడవరం-6,పుత్రేవు పద్మజ(వై.సి.పి)దండుపాటి వరహాకుమారి(జనసేన) చోడవరం-8, రొంగలి రమనమ్మ(వై.సిపి),మోదిని సత్యవేణి(టిడిపి) పోటీలో నిలిచారు.

**ఇనామినేషన్‌గా మూడు ఎంపీటీసీలు:-**

చోడవరం-2లో గూనూరు ధనలక్ష్మి(వై.సి.పి), చోడవరం-7యడ్ల పార్వతి(వైసిపి), లక్ష్మిపురంలో సంద్రాన వీరన్న (వై.సి.పీ)పోటీ లేకపోవడంతో ఏకగ్రీవమైనట్లు అధికారులు తెలిపారు.

## గేట్-2020 ఫలితాలలో

# 1వ ర్యాంకును కైవసం చేసుకున్న దేవేంద్రసింగ్ నెగి



విశాఖపట్నం : గేట్-2020 ఫలితాలను నిర్వాహక సంస్థ ఐఐటి ఢిల్లీ విడుదల చేసింది. మొత్తం 6,85,088 విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుకాగా సుమారు 1,28,800 మంది ఉత్తీర్ణులైనట్లుగా పేర్కొంది. వెలువడిన గేట్-2020 ఫలితాలలో విశాఖపట్నంలోని డాబాగార్డెన్స్‌లో గల ఇంజనీర్స్ హబ్ మేనేజింగ్ డైరెక్టర్ దేవేంద్రసింగ్ నెగి అఖిల భారత స్థాయిలో 1వ ర్యాంకును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనతో పాటుగా తమ సంస్థలో కోచింగ్ తీసుకున్న విద్యార్థులలో వి.జితేంద్రకుమార్-14, ఎం.మణికంఠ-76, బి.వెంకటేష్-204, ఎన్.హిమప్రియ-276, ఎన్.ప్రవీణ్‌కుమార్-900 ర్యాంకులతో పాటు మరెన్నో సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తమ సంస్థకు చెందిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో జరగబోయే పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తామనే ఆశాభావం వ్యక్తం చేశారు.

# లే అవుట్ పనులపై సమీక్షించిన ప్రత్యేక అధికారి

శ్రీకాకుళం : జిల్లాలో చేపట్టిన ఇళ్ల స్థలాల లే అవుట్ పనులను ప్రత్యేక అధికారి కె.ధనంజయరెడ్డి శనివారం పరిశీలించారు. జిల్లా పర్యటనలో భాగంగా విచ్చేసిన ఆయన శనివారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జె.నివాస్, సంయుక్త కలెక్టర్ డా. కె.శ్రీనివాసులతో కలిసి జిల్లాలో నిర్వహిస్తున్న ఇళ్ల స్థలాల లే అవుట్ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగులో ఉన్న లే అవుట్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, లే అవుట్ల వద్ద ఇళ్ల స్థలాలకు నెంబర్లను కేటాయించాలన్నారు. తొలుత మండలాల్లో జరుగుతున్న లే అవుట్ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ జిల్లాలో లే అవుట్ పనులు 84 శాతం పూర్తయినట్లు చెప్పారు. మిగిలిన పనులు రెండు రోజుల్లో పూర్తిచేయడం జరుగుతుందన్నారు. సమావేశం అనంతరం రాగోలు మరియు పొన్నాడ పంచాయతీలలో చేపట్టిన లే అవుట్ పనులను ప్రత్యేక అధికారి స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## గ్రేటర్ విశాఖ రెండోవార్డులో

# వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం



భీమునిపట్నం: గ్రేటర్ విశాఖ రెండో వార్డులో శిల్లా కరుణాకర్ రెడ్డి సతీమణి కార్పొరేట్ అభ్యర్థిని శిల్లా సరళ రాణిగా ఆధ్వర్యంలో వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్త లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేట్ అభ్యర్థిని సరళ రాణి ని పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరెడ్డి సీనియర్ నాయకులు శిల్లా భాస్కర్ రెడ్డి మహిళలు అందరూ కలిసి ఘనంగా సత్క రించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తదుపరి కార్యాచరణను, జగనన్న ప్రవేశ పెట్టిన నవరత్నాలను ప్రజల్లోకి ఎలా తీసుకువెళ్ళాలో, తెలుగుదేశం పార్టీ స్వార్థ రాజకీయాలను ప్రజలకు వివరించడం మొదలగు అంశాలను గురించి చర్చించుకున్నారు.

# పోషకాహారమే ఆరోగ్యం : డాక్టర్ భవాని





యానాం : పోషక పదార్థాలు కలిగిన ఆహారమే ఆరోగ్యమని ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ భవాని పేర్కొన్నారు .పౌష్టికాహార వారోత్స వాల్లో భాగంగా నియోజకవర్గంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో ఆయా గ్రామాలలో పోషకాహార ఉత్సవాలను నిర్వహి స్తున్నారు. ఈ సందర్భంగా శనివారం దరి యాల తిప్ప ఆరోగ్య ఉప కేంద్రం లో గ్రామ మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ భవాని మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, రోగులకు, ప్రజలు ఎవరికైనా పోషక పదార్థాలు కలిగిన ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పు దినుసులు, గుడ్లు మొదలగునవి ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉండి రక్తహీనత కలగకుండా చురుగ్గా ఉంటారని తెలిపారు .అనంతరం పోషకాహార ర్యాలీ ఆ గ్రామ వీధులలో నిర్వహించారు .అదే విధంగా కురసం పేట గ్రామములో పోషకాహార ర్యాలీ ,మహిళల అభివృద్ధి కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలు ఇతర మహిళల అభివృద్ధి కొరకు సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శేషు కుమారి, దేవిక, లోవతల్లి, అంగన్వాడి టీచర్ మంగతాయారు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ లక్ష్మీ బాయి, ధనలక్ష్మి, విజయలక్ష్మి మహిళలు పాల్గొన్నారు.

# జానీ ఆధ్వర్యంలో వైసీపీలో పలువురు చేరిక



అనకాపల్లి : వైసిపి పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పార్టీలోకి చేరికలు జరుగుతున్నాయి. శనివారం 82 వ వార్డు నర్సింగ్ రావు పేట వైఎస్ఆర్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకి రామ రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మంది యువకులు వైఎస్ఆర్ పార్టీలో చేరారు. ప్రముఖ సంఘ సేవకుడు. పల్లా గోపాల కృష్ణ తో పాటు అంజియ్యా కాలనీకి చెందిన యువకులు పార్టీలో చేరారు. జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధి చూసి పార్టీలో చేరుతున్నట్టు వారు తెలియజేశారు. వైఎస్ఆర్ పార్టీలో చేరిన వారు. అల్లు మల్లు జయరాం. సురేష్. శ్రీను. సంతోష్ కుమార్ . బుజ్జి. సూరిబాబు. యువకులు చేరారు. ఈ కార్యక్రమంలో 82 వార్డు వైసీపీ అభ్యర్థి మందపాటి సునీత. పలక వాసు. గైపూర్ రాజు. వైయస్సార్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 6వ వార్డులో టీడీపీ అభ్యర్థి ప్రచారం



మధురవాడ : జీవీఎంసీ ఎన్నికలు నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో అభ్యర్థులు ప్రచార బాట పట్టారు. ఈ క్రమంలో 6వవార్డు టీడీపీ అభ్యర్థి పోతిన లక్ష్మి స్థానిక వార్డు అధ్యక్షుడు దాసరి శ్రీనివాసు తో కలిసి కొమ్మాది త్రిశక్తీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారానికి సిద్ధమయ్యారు. అనంతరం కొమ్మాది పరిసర ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి సైకిల్ గుర్తు పై ఓటువేసి తనని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీను, పోతిన ఎల్లంనాయుడు, పోతిన ప్రసాద్, పోతిన ప్రమీల, పోలిశెట్టి నాగేశ్వరరావు, గొల్లంగి ఆనంద బాబు, సత్యవాణి, బలరాం, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 11వతేదీన జరగబోయే

# నేషనల్ లోక్ అదాలత్‌పై సమీక్షా సమావేశం



పెద్దాపురం : ఏప్రిల్ 11వతేదీన జరగబోయే నేషనల్ లోక్ అదాలత్‌ను ఉద్దేశించి మండల న్యాయ సేవాధికార సంస్థ వారు ఆర్.జె.విశ్వ నాథం, 7వ జిల్లా న్యాయాధికారి, వాది అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఇందులో బాగంగా కె.రత్నకుమార్ ఛైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి సునందమ్మ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, టి.జ్యోత్స్నాదేవి, ఏజెఎఫ్‌సి మెజిస్ట్రేట్ పాల్గొన్నారు. పోలీసులను, లాయర్లను, ఇన్సూరెన్స్ కంపెనీల వారిని ఉద్దేశించి జరగబోయే నేషనల్ లోక్ అదాలత్‌లో మరిన్ని కేసుల పరిష్కారం ఎక్కువగా చేసి జిల్లాలో పెద్దాపురం ప్రధమస్థానంలో ఉండేటట్లుగా ఈ చర్యలు తీసుకోవాలన్నారు. ఇంతవరకు జరిగిన అన్ని లోక్ అదాలత్‌ల లోనూ పెద్దాపురం కోర్టులో చాలా ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యాయని సంతోషం వ్యక్తం చేసి, పోలీసులను, లాయర్లను అభినందించారు. రత్నకుఆర్ మాట్లాడుతూ బహుశా ఆయనకు పెద్దాపురం కోర్టులో ఇదే ఆఖరి నేషనల్ లోక్ అదాలత్ అని, కావున చివరిగా ఇక్కడ ఆఖరి లోక్‌అదాలత్‌లో ఎప్పటిలాగానే మరిన్ని ఎక్కువ కేసులు పరిష్కారం చేసి పెద్దాపురం కోర్టుకు మంచి పేరు తేవాలని కోరారు. ఇందులో భాగంగా వేదుల సుబ్రహ్మణ్యం, బార్ ప్రెసిడెంట్, పెద్దాపురం సిఐ, ఎస్ఐ జగ్గంపేట, రంగంపేట, ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఎస్ఐ, న్యాయవాదులు జనార్ధనం, ఏవిఆర్.పంతులు, ఎంఎస్ఎన్.మూర్తి, ఎస్.విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

## మహావైకుంఠనారాయణ యాగంనిర్వహణకు రూ.2,00,000/- విరాళం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో శ్రీ స్వామివారి దేవస్థానం నుందు నిర్వహించబడుతున్న మహావైకుంఠనారాయణ యాగం నిమిత్తం గుంటూరు కు చెందిన సోమ రాజు,శ్రీమతి లలితా రూ.2,00,000/- లు విరాళము ఇచ్చి శనివారం స్వామివారి యాగము నందు పాల్గొని పూజలు నిర్వహించారు.ఆయన కుటుంబ సభ్యులను కార్యనిర్వాహణాధికారి వేంద్ర. త్రినాధరావు ఘనంగా సత్కరించారు.

## సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,000/- విరాళం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి రాజమహేంద్రవరం గ్రామానికి చెందిన జి.పద్మజ దేవి రూ.1,00,000/- విరాళమును దేవస్థానం ఈవో వి.త్రినాధరావుకు ఇచ్చి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం ఉగాది రోజున కె.విజయలక్ష్మి పేరున అన్నదానం జరిపించవలసినదిగా కోరారు. ఈ సందర్భంగా దాతలను ఈవో త్రినాధరావు అభినందించారు.

## ఏసీ కోచ్‌లలో ఉలెన్ దుప్పట్లు కట్ కరోనా నివారణకు రైల్యే ప్రత్యేక చర్యలు

కాకినాడ: కరోనా వైరస్ దెబ్బ ఏసీ బోగీలలో ప్రయాణించే రైలు ప్రయాణికులపై పడింది.ఇంత వరకు ఏసీ బోగీలలో శుభ్రపరచిన తెల్లని దుప్పట్లతో పాటు ఉలెన్ దుప్పట్లను సరఫరా చేసేది.ప్రస్తుతం కరోనా వైరస్‌భయంతో ... ప్రయాణికుల భద్రత కోసం ఉలెన్ దుప్పట్ల పంపిణీని సరఫరా చేయడం నిలిపి వేసింది. ఒక వేళ ప్రయాణికులు కోరితే మాత్రమే ఉలెన్ దుప్పట్లను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నమని దక్షిణ మధ్య రైల్వే ఛీఫ్ పీఆర్వో రాకేష్ తెలిపారు.ఉలెన్ దుప్పట్లు కోసం చూడకుండా తమ సొంత ఏర్పాట్లు చేసుకోవాలని తద్వారా కరోనాను అరికట్టేందుకు సహకరిచాలని ప్రయాణికులకు విజ్ఞప్తి చేసారు. ఈనిషేదం ఏప్రిల్15 వరకు అమలులో ఉంటుందని చెప్పారు.అంతేకాక ఏసీ కోచ్‌లలో 23 నుంచి 25 డిగ్రీలు మాత్రమే ఉండే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు.

## ఏకగ్రీవమైన మూడు వైసిసి కౌన్సిలర్స్ వార్డులు



అమలాపురం: మున్సిపల్ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ప్రచారాల్లో బిజీ అయ్యారు. ఓటరులను ఎలా ప్రసన్నం చేసుకోవాలనే పనిలో అభ్యర్థులు నిమగ్నమై హామీల వర్షం కురిపిస్తున్నారు. గతంలోని ఎలక్షన్లకు భిన్నంగా ఎన్నడూ కనీ... వినీ విధంగా అమలాపురం రాజకీయం వివిధ మడుపులు తిరుగుతుంది.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్‌గా నామినేషన్‌లు వేసిన 11వ వార్డు వాసంశెట్టి కృష్ణకుమారి, 16 వార్డు దొమ్మేటి పరశురాముడు, 17వ వార్డు నుండి మట్టపర్తి నాగేంద్రల వార్డులు ఏక్గీగ్రీవం అయ్యాయి. దీంతో ఆయా వార్డులో వైసిపి నాయకులు, కార్యకర్తలు సంభరాలు నిర్వహించుకున్నారు. అలాగే మరిన్ని వార్డుల్లో నామినేషన్లు వేసిన అభ్యర్థిత్వాలు ఏకగ్రీవం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.1,61,000/- విరాళం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి విశాఖపట్నం సిరిపురం గ్రామానికి చెందిన దామెర.రామకృష్ణ ప్రసాద్ రూ.1,00,000/- విరాళమును దేవస్థానం ఈవో వి.త్రినాధరావుకు ఇచ్చి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో డిసెంబర్ 13వ తేదీన అన్నదానం జరిపించవల సినదిగా కోరారు.అదేవిధంగా విశాఖపట్నం వెంకట్రాజ నగర్ కు చెందిన ఉమ్మిడి. సత్యనారాయణ రూ.61,101/-విరాళమును ఈవో త్రినాధరావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో జూన్1వ తేదీన అన్నదానం జరిపించవలసినదిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను ఈవో త్రినాధరావు అభినందించారు.

## కనుల పండుగగా నూకాలమ్మ గరగల మహోత్సవం



అన్నవరం: తూ.గో.జిల్లా శంఖవరం మండలం మండపం గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ నూకాలమ్మతల్లి గరగల మహోత్సవం శనివారం అన్నవరంలో అత్యంత వైభవంగా జరిగింది. కలియుగ ప్రారంభానికి సంకేతంగా నిలిచే ఉగాది పర్వదినానికి ముందు రోజు అనగా పాల్గున బహుళ అమావస్య రోజున శ్రీశ్రీశ్రీ నూకాలమ్మవారి జాతర మహోత్సవం జరుగుతుంది.నూకాలమ్మ అమ్మవారు ఇక్కడ ప్రజల యొక్క గ్రామ దేవతగా వెలుగొందింది.

ఈ అమ్మవారు చాలా శక్తి వంతమైన అమ్మవారని ఇక్కడ ప్రజల ప్రగాఢ విశ్వాసం.అయితే అమ్మవారి జాతరకు వారం రోజులు ముందుగా అమ్మవారు అన్నవరం అత్తి కుటుంబం యొక్క ఆడపడుచుగా ఉన్నందున అత్తి వారి ఇంట నుంచే చీర,సారె అందజేస్తుం టారు.అదే అనవాయితీగా శనివారం ఉదయం 11 గంటలకు అమ్మవారు పూల గరగతో వచ్చారు.గ్రామంలో ఉన్న మహిళలు అందరూ వచ్చి పూలగరగకు బిందెలతో నీళ్లు పోసి పసుపు,కుంకుమ,వడపప్పు,చలివిడి వంటి వాటిని అమ్మవారికి నివేదగా సమర్పించారు.మధ్యాహ్నం 12 గంటల నుండి అమ్మవారి గరగల నృత్యం అత్యంత వైభవంగా జరిగింది.అమ్మవారి గరగల నృత్యం తిలకించే భక్తులకు కొంతమంది పులిహోర,మజ్జిగ వంటి పానీయాలు పంపిణీ చేసారు.రాత్రి 9 గంటలకు పెద రావిచెట్టు సెంటర్ నందు అమ్మవారి జాగరణ,గరగల కోలాటం,వినోద కార్యక్రమాలు వంటివి నిర్వహించారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా స్దానిన ఎస్సై మురళీమోహన్ తగిన బందోబస్తు ఏర్పాట్లు చేసారు.

## భద్రతతో మెరుగైన జీవితం



కాకినాడ రూరల్: ప్రమాదాలు పనిచేసే ప్రాంతం లేదా రోడ్లపై మాత్రమే కాదని మనం అత్యంత సురక్షితమని భావించే ఇళ్లల్లో కూడా జరగవచ్చు కాబట్టి అన్ని రకాలుగా భద్రతా చర్యలు తీసుకోవాలని కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ భద్రత అధికారి ఎం.మోహన్ కుమార్ పేర్కొన్నారు.

సర్పవరం జంక్షన్‌లో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో భద్రత పక్షోత్సవాలు సందర్భాన్ని పురస్కరించుకొని మోహన్ కుమార్ అవగాహన కల్పించారు.వంట గ్యాస్ వినియోగం,ప్రామాణికం కానీ విద్యుత్ వైరింగ్, బాత్రూంలో ఫ్లోరింగ్, నిర్దిష్ట ప్రమాణాలు లేని విద్యుత్ పరికరాలు, ఆహార భద్రత, వంటింటి ప్రమాదాలు జాగ్రత్తలపైమోహన్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడబాలరత్న ప్రసాద్,రాఘవరావు,బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## 3వ డివిజన్ భాజపా జనసేన సమన్వయ సమావేశం



బీమునిపట్నం: భాజపా 3 వ డివిజన్ అధ్యక్షుడు డా. వాయునందననరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో భాజపా జనసేన ఉమ్మడి అభ్యర్థిని కుంటుభక్త సునీత మాట్లాడుతూ మోదీజీ ఆశయ సాధనకు కృషి చేస్తానన్నారు. భీమిలిని పర్యాటకంగా అభివృద్ధి చేస్తానని, ప్రజాస మస్యలపై నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో భాజపా జిల్లా కార్యదర్శి వాసుపల్లి శ్రీహరి, సీనియర్ నాయకులు ఉప్పాడ అప్పారావు, ఒకటో డివిజన్ భాజపా సమన్వయ కర్త లీలావతి, పరిమిళ, కంటుభుక్త రామానాయుడు, మూడో డివిజన్ భాజపా నాయకులు ప్రధానకార్యదర్శి కుమార్ రాజ్ పురోహిత్, కార్యదర్శి కంచుబోయిన రాజారావు, కోశాధికారి భరత్ కుమార్, మూడో డివిజన్ జనసేన నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆధునిక బోధనా విధానాలు అవసరం



భీమునిపట్నం : బోధన, అభ్యాసన విధానాలలో ఆధునిక పోకడలను ఆకళింపు చేసుకోవాలని ఏయూ సాఫ్ట్ స్కిల్స్ శిక్షకులు చల్లా కృష్ణవీర్ అభిషేక్ అన్నారు.

తగరపువలస శారదా పబ్లిక్ స్కూల్లో శనివారం ఆయన మాట్లాడుతూ ఏ రోజు ఆయన ' ఆధునిక బోధనా విధానాలు' అంశంపై ప్రసంగించారు. శాస్త్రీయ అంశాలను సులభంగా ఆకళింపు చేసుకునే విధంగా నూతన బోధన విధానాలు ఉపకరిస్తున్నాయన్నారు. ముందుగా విద్యార్థుల అవసరాలు, స్థాయిని అధ్యాపకులు గుర్తిచాల్సిన అవసరం ఉందన్నారు. భావోద్వేగ బోధన విధానాలు విద్యార్థులలో ఆసక్తిని పెంపొందించి, అభ్యసనాన్ని సులభతరం చేస్తున్నాయని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల సంచాలకులు డాక్టర్ అనుపమ జ్యోతిర్మయి, చైర్మన్ ఎస్.ఏ చంద్రమౌళి, డాక్టర్ సాధిక్ ఆలమ్, శ్రీదేవి, ఉమాశంకర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల తరపున అభిషేఖ్ ను సత్కరించారు.

## విస్తృతంగా ఎంపిటిసి అభ్యర్థి ప్రచారం



అమలాపురం: అమలాపురం రూరల్ మండలం ఇందుపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసి అభ్యర్థిగా గుత్తుల సత్యనారా యణ (జి.ఎస్) ఇందుపల్లి గాజులమెరకలో ప్రచారాన్ని శనివారం ప్రారంభించారు. అనంతరం ఇందుపల్లి మెయిన్ రోడ్డులోని పెదమల్లు నాగేంద్ర, ధనరాజులను కలిసి తమ గుర్తు ఫ్యాన్ అని ఫ్యాన్‌పై ఓటు వేసి తమను గెలిపించాలని ఓటరులను ఓట్లు అభ్యర్థించారు. అలాగే భట్లపాలెం, ఇందుపల్లి గరువు, బంతువారిపేట, కొత్తవీధి తదితర ప్రాంతాల్లోను దేవాలయాలను సందర్శించిన అంతరం ఓటరులను కలిసారు. ఈ ప్రచారంలో మండల వైసిపి నాయకులు బంతు గోవిందుశెట్టి, గ్రామ కమిటీ అధ్యక్షులు కుడుపూడి నాగరాజు, చొల్లంగి బాలరాజు, కుడుపూడి రమణ, చొల్లంగి శ్రీను, యనమదల వినయ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ గ్రామీణంలో 11 వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీలు ఏకగ్రీవం

కాకినాడ : కాకినాడ రూరల్ మండలపరిషత్ ఎన్నికల్లో 18 ఎంపీటీసీ స్థానాలకుగాను 11స్థానాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.దీనితో ఆపార్టీ నేతలు సంబరాల్లో మునిగిపోయారు. సర్పవరం-1 వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గుత్తుల శ్రీనివాసరావు, సర్పవరం-2పుల్ల వెంకటలక్ష్మి,సర్పవరం-4 కేతా.సూర్యచంద్రరావు, సర్పవరం-3 సారా రాజేష్ కుమార్,గంగనాపల్లి-1చవ్వాకుల గనిలక్ష్మి, గంగనాపల్లి-2వాసంశెట్టి లోవనాధం, రేపూరు మామిడాల నాగచక్రం, పండూరు-2నందిపాటి వెంకట శ్రీనివాస్, నేమం గుత్తుల సత్తిబాబు,తమ్మవరం కొల్లా భాస్కరరావు, కొవ్వాడ గోపిశెట్టి పద్మజ ఉన్నారు.కాగా తిమ్మాపురం-1,2,కొవ్వూరు-1,2,సూర్యారావు పేట-1,2,పండూరు-1 స్థానాల్లో ఎన్నికలు జరుగనున్నాయి.

# కోడ్ పట్టదా...?

## ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన రెవెన్యూ

## కోడ్ అమల్లో... బియ్యం కార్డులు పంపిణీ

## బియ్యం కార్డుకి పార్టీ రంగులా...!



శంఖవరం: ఈ నెల ఏడో తేదీ నుంచి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ రెవెన్యూ శాఖ తమ కార్యాలయంలో బియ్యం కార్డులు పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేసింది. బియ్యం కార్డులు కాస్త గ్రామ రెవెన్యూ అధికారి,గ్రామ వాలంటీర్ల సహకారంతో రహస్యంగా పంపిణీ చేస్తున్నారు.ఎన్నికల కోడ్ అమలు చేయవలసిన అధికారులే...కంచే చేను మేస్తే అన్న సామెతగా ఈ మండలంలో అధికారులు వ్యవహరిస్తున్నారు.శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోల గదిలో రహస్యంగా బియ్యం కార్డులను గ్రామాల వారిగా సిద్ధంచేసి విఆర్వోలకు అప్పగించారు. దీంతో గ్రామ వాలంటరీల సహకారంతో శనివారం బియ్యం కార్డులు పంపిణీ గ్రామాల్లో రహస్యంగా పంపిణీ చేస్తున్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇష్టమైన ఆదేశాలు జారీ చేసిన, ఆఆదేశాలను శంఖవరం రెవెన్యూ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలుకు చెందిన గుర్తింపు కార్డులకు పార్టీ రంగులతో ముద్రించి ప్రజలకు అందించడంలో ప్రభుత్వ ఉద్దేశం ఏమిటో అర్థం కావడం లేదు.ఇప్పటికే రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వ ప్రభుత్వ భవనాలకి పార్టీ రంగులు వేయడం పై మొట్టికాయ వేసినప్పటికీ, హైకోర్టు తీర్పును దిక్కరించి, ప్రభుత్వ భవనాలతో పాటు సంక్షేమ పథకాల గుర్తింపు కార్డులు కూడా పార్టీ రంగులుతో ముద్రించిన కార్డులు పంపిణీ చేయడం విశేషం.రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలను కూడా లెక్క చేయకుండా వ్యవహరించడంపై ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ప్రభుత్వ సొమ్ముతో దర్జాగావారి పార్టీకి చెందిన రంగులతో ప్రభుత్వ కార్డు ముద్రించడం నేరమైన ముద్రించి పంపిణీ చేస్తున్నారు.సంక్షేమ పథకాల గుర్తింపు కార్డులకు పార్టీ రంగులుతో ముద్రించ కుండా రాష్ట్ర హైకోర్టు కలగజేసుకొని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని చేయాలని రాష్ట్ర ప్రజలు కోరుతున్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన అధికారులపై ఎన్నికల కమిషన్ కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




# ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌తోనే అభివృద్ధి

## వైకాపాలోకి వలసల జోరు .. జీవీఎంసీ ఎన్నికల్లో వైసీపీదే విజయం

## కార్పొరేట్ అభ్యర్థులకు బి-ఫారంలను అందజేసిన యంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం: పలు పార్టీల నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసల జోరు కొనసాగుతోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన మెచ్చి వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా భారీసంఖ్యలో వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్నారు. స్థానిక ఎన్నికల ముందు ఈ చేరికలు పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతున్నాయి. తాజాగా విశాఖ నార్త్ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి, మంత్రి కన్నబాబు, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ సమక్షంలో టీడీపీకి చెందిన పలువురు నేతలు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యే గురుమూర్తి రెడ్డి, మాజీ కార్పొరేటర్ పిఎల్ఎస్ఎన్ ప్రసాద్, టీఎస్ఎన్ మూర్తి, రజక సంఘం నార్త్ అధ్యక్షుడు సత్యనారాయణ పార్టీలోకి చేరారు. వారికి ఎంపీ విజయసాయిరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

**ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌తో ఉత్తరాంధ్ర అభివృద్ధి**

జీవీఎంసీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీదే విజయం అని ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. విశాఖను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌తో ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందన్నారు.

అన్ని జిల్లాలు అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని తెలిపారు. విశాఖను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. విశాఖ నుంచి భోగాపురం వరకు మెట్రో రైలు ప్రాజెక్టును ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

పురుషోత్తమపట్నం నుంచి విశాఖకు తాగునీటి కోసం పైప్‌లైన్ వేస్తామని విజయసాయిరెడ్డి తెలిపారు.

**ఆదర్శ పాలన చేస్తున్నారు మంత్రి కన్నబాబు**

సీఎం వైఎస్ జగన్ ఆదర్శ పాలన అందిస్తున్నారని వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు అన్నారు.

సీఎం జగన్ బీసీలకు వెన్నుముకగా ఉన్నారని తెలిపారు. ఏలూరు డిక్లరేషన్‌ను అమలు చేసి చూపించారని కన్నబాబు పేర్కొన్నారు.



యంపీ విజయసాయిరెడ్డి, మంత్రి కురసాల కన్నబాబు సమక్షంలో పార్టీలో చేరుతున్న తిప్పల గురుమూర్తి రెడ్డి



ఉత్తర నియోజకవర్గ కార్పొరేట్ అభ్యర్థులకు బి-ఫారంలను అందజేసిన అనంతరం సమన్వయకర్త కె.కె. రాజుతో పాటు నియోజకవర్గ గ్రేటర్ ఎన్నికల కన్వీనర్లు చొక్కాకుల వెంకటరావు, రొంగలి జగన్నాధం, సత్తి రామకృష్ణా రెడ్డి తదితరులు



21వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న నగర వైకాపా అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్‌కు బి-ఫారంను అందజేస్తున్న యంపీలు విజయసాయిరెడ్డి , యంవీవీ సత్యనారాయణ, తదితరులు.

## వంశీ ప్రచార పర్వం



విశాఖపట్నంః శనివారం 21వ వార్డు నుంచి జీవీఎంసీ కార్పొరేటర్ వైసీపీ అభ్యర్థిగా వైసీపీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రచార పర్వానికి శ్రీకారంచుట్టారు. కొయ్యవీధి, రెల్లివీధి ,కనకమ్మ గుడి ప్రాంతాల్లో పర్యటించి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ, పార్టీని గెలిపించాలని కోరారు. గత 15 సంవత్సరాలుగా స్థానిక ప్రజలతో ఉన్న సంబంధాలను గుర్తించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వైసీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



*జీవీఎంసీ ఎన్నికల్లో 50 వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వావిళ్ళ పల్లి ప్రసాద్ గారిని గెలిపించాలని వారి సతీమణి ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ నిర్మల గారు 50 వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు నిత్యం ప్రజల మధ్యే ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రసాద్ గారిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు అనంతరం ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు.*

*ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.*

## 6 వ వార్డులో వైసీపీ అభ్యర్థి ప్రచారం



మధురవాడ : మహా విశాఖ స్థానిక ఎన్నికల సమరం మొదలైంది. అధికార వైసీపీ చెందిన 6 వార్డ్ అభ్యర్థి డాక్టర్ ప్రియాంక వార్డులో సుడిగాలి పర్యటన చేసారు. ముందుగా స్థానిక నేతలతో మమేకమై వార్డుపై సమస్యలను తెలుసుకొని అనంతరం కొమ్మాది కూడలి త్రిశక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. సాయంత్రం మంత్రి అవంతి తో కలిసి ప్రియాంక భగవాన్ దాస్ కాలనీ, జీచీచీఖ=వీ కాలనీ, సేవ నగర్, తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తు పై ఓటువేసి తనని గెలిపించి ఈ ప్రాంతం అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు బొట్ట అప్పలరాజు, రోశిరెడ్డి, పాతిన ఎల్లాజీ, గుంటబోయన సంజీవ్ యాదవ్,పిళ్ళా రమణ, మహిళా అధ్యక్షురాలు కొండపల్లి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 50 వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వావిళ్ళపల్లి ప్రసాద్‌కు బి-ఫారం అందజేత



విశాఖ సిటీః జీవీఎంసీ ఎన్నికల్లో భాగంగా 50వ వార్డు వైసిపి అభ్యర్థిగా వావిళ్ళపల్లి ప్రసాద్‌ను అధిష్టానం ఖరారు చేసింది. దీనిలో భాగంగా శనివారం ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలోని కే కే రాజు బి-ఫారంను వావిళ్ళపల్లి ప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అన్ని విధాలా అందరికీ అందేలా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి విశాఖ మేయర్ పదవిని కైవశం చేసుకొని బహుమతిగా అందజేస్తామని తెలియజేశారు. నా అభ్యర్ధనను ఆదరించిన ఎంపీ విజయసాయరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కే చంద్రమౌళి, రొంగలి జగన్నాథం, సత్తి రామకృష్ణారెడ్డి, చొక్కాకుల వెంకట్రావు, సనపల బంగారు రాజు, విశ్వనాథరాజు, వార్డు అధ్యక్షురాలు పప్పల సునీత, నంబాల ఈశ్వరరావు, పైడి ప్రతాప్, వార్డు నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పారదర్శకంగానే టికెట్ల కేటాయింపు స్థానికులకే పట్టంకట్టండి

### 49వ వార్డులో వైకాపా వార్డు కార్యాలయాన్ని ప్రారంభించిన కె.కె. రాజు



విశాఖ సిటీః ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ నుండి ప్రతిపాదించిన అభ్యర్థుల జాబితా పారదర్శకంగానే, జగన్ మహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగానే అభ్యర్థులు ఎన్నుకోబడ్డారని, వారికే టికెట్ల కేటాయింపు జరిగిందని ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు తెలియజేశారు.

శనివారం సాయంత్రం 49వ వార్డులో వైకాపా అభ్యర్థి అల్లు శంకరరావు నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన కె.కె. రాజు మాట్లాడుతూ ప్రజల మధ్య ఉంటూ, ప్రజల కోసం పాటుపడుతూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ స్థానికత కలిగే నాయకులకేపార్టీ టికెట్లు కేటాయించామని ఆయన తెలియజేశారు.

రానున్న గ్రేటర్ ఎన్నికల్లో వఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరికీ ప్రజలు పట్టం కట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకువెళ్లి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సున్నిత మనస్కుడైన అల్లు శంకరరావు సేవలను ప్రతీ ఒక్కరూ గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ గ్రేటర్ ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, రొంగలి జగన్నాధం, సత్తి రామకృష్ణా రెడ్డి, సంఘ సేవకుడు బోకం శ్రీనివాస్ (నెం. 9 శ్రీనివాస్), మరియు స్థానిక నాయకులు, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంత రెచ్చగొట్టినా సంయమనమే

### మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



విజయనగరం : టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుపై మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికలపై చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మంత్రి బొత్స శనివారం విజయనగరంలో మీడియాతో మాట్లాడుతూ.. పచ్చ నేతలకు లోకమంతా పచ్చగానే కనిపిస్తుంది. చిన్న చిన్న ఘటనలను చూపి లబ్ధి పొందాలని చంద్రబాబు చూస్తున్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు. చంద్రబాబు ఎంత రెచ్చగొట్టినా సంయమనం పాటిస్తాం. ఆయన తానా అంటే పవన్ కల్యాణ్ తందానా అంటున్నారు. రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించాలని చంద్రబాబు కుట్రలు చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్ సీపీకి పట్టం కట్టడం ఖాయం. గత అయిదేళ్లలో చంద్రబాబు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. ఆయనకు విలువలు, సిద్ధాంతాలు లేవు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకూ అందుతున్నాయి. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా.. సీఎం జగన్ ధైర్యంగా ముందుకెళ్తున్నారు. ముఖ్యమంత్రి పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి అని అన్నారు.

## కరోనా 'బంద్..'

### విద్యా సంస్థలు, షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లు

### షెడ్యూల్ ప్రకారం టెన్త్, ఇంటర్ పరీక్షలు

### తెలంగాణలో ముందస్తు చర్యలు

### సీఎం కేసీఆర్ ఆదేశాలు

హైదరాబాద్: కరోనా వైరస్ విస్తరిస్తున్న కారణంగా తెలంగాణ ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 31 వరకు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించిన సర్కార్.. టెన్త్, ఇంటర్ పరీక్షలు మాత్రం యథాతథంగా నిర్వహించాలని నిర్ణయించింది.

ఈ నెలాఖరు వరకు విద్యా సంస్థలు, థియేటర్లు, షాపింగ్ మాల్స్ మూసివేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. వీటిపై తుది నిర్ణయాన్ని కేబినెట్ సమావేశంలో తీసుకోనున్నారు.

అసెంబ్లీలోని కమిటీ హాల్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్రంలో కరోనా వైరస్ ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు.

షెడ్యూల్ ప్రకారం పదోతరగతి పరీక్షలు నిర్వహించాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు. ఆది, సోమ వారాలు కూడా శాసనసభ సమావేశాలు జరగనున్నాయి.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com